# 8వ అధ్యాయము

## కొండమీది ప్రసంగం

క్రీస్తు ఆజ్ఞలకు విధేయులుగా ఉండు శిష్యులను తయారుచేయుటకు ఔత్సాహికంగా ఉన్న దైవసేవకుడు యేసు కొండమీది ఇచ్చిన ప్రసంగం యెడల చాలా ఆసక్తి చూపుట సహజం. ఎందుకంటే యేసు చేసిన ప్రసంగాలలో ఈ ప్రసంగం చాలా పెద్దది మరియు అది ఆయన ఆజ్ఞలతో నిండియున్నది. శిష్యులుగా తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంగల దైవసేవకుడు ఆ ప్రసంగంలో ఉన్న ఆజ్ఞలన్నిటికీ విధేయుడగుటయే కాక తన శిష్యులకు కూడ ఆ ఆజ్ఞలన్నిటిని బోధించెను.

మత్తయి 5 నుండి 7 అధ్యాయాలలో వ్రాయబడిన ప్రసంగంలో నేను అర్థం చేసుకున్న సారాంశం మీతో కూడా పంచుకుందామనుకుంటున్నాను. నేను దైవసేవకులను ఈ ప్రసంగంలోని ప్రతి వచనమును వారి శిష్యులకు బోధించమని ప్రోత్సహిస్తు ఉంటాను. ఈ ప్రసంగం గురించి నేను వ్రాసిన వివరణ వారికి ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.

ఈ క్రింద ఇవ్వబడిన విషయాలు ఆ ప్రసంగం యొక్క ముఖ్యమైన అంశాలు.

I. యేసు తన మాటలు వినుటకు ఆసక్తిగల వారిని పోగుచేయుట (5:1-2)

II. పరిచయం (5:3-20)

- ఎ. దీవించబడిన వారి యొక్క దీవెనలు మరియు వారి విశిష్ట గుణములు (5:3-12)
- బి. వెలుగువలె మరియు ఉప్పువలె కొనసాగమని మందలించుట (5:13-16)
- సి. క్రీస్తును వెంబడించు వారికి ధర్మశాస్త్రముతో ఉన్న సంబంధం (5:17-20)

III. ప్రసంగం: పరిసయ్యులు మరియు శాస్త్రుల కన్నను మిక్కిలి యదార్థవంతులుగా ఉండుడి. (5:21-7:12)

- ఎ. వారివలెకాక ఒకరిని ఒకరు ప్రేమతో నుండుడి (5:21-26)
- బి. వారివలె కాక లైంగిక జీవితంలో కల్మషం లేకుండా ఉండుడి (5:27-32)
- సి. వారివలె కాక నిజాయితీగా నుండుడి (5:33-37).
- డి. వారివలె కక్ష సాధించకుడి (5:38-42)
- ఇ. వారివలె నీ శత్రువులను ద్వేషించకుడి (5:43-48)
- ఎఫ్. వారివలెకాక సరి అయిన ఉద్దేశ్యంతో మంచి చేయుడి (6:1-18)
  1. కపటం లేకుండా బీదలకు సహాయం చేయుడి (6:2-4)
  2. సరి అయిన ఉద్దేశ్యం కొరకు ప్రార్థించుడి (6:5-6)

3. ప్రార్థన మరియు క్షమాపణ గురించి అపోహలు, పొరపాట్లు (6:7-15)

ఎ. ప్రార్థనకు సంబంధించిన సూచనలు

బి. ఒకరినొకరు క్షమించుటను గూర్చిన అవశ్యకత (8:8-15)

4. సరియైన ఉద్దేశ్యం కొరకు ఉపవాసముండుట (6:16-18)

జి. పరిసయ్యులు మరియు శాస్త్రులవలె డబ్బుకు దాసోహం కాకండి (6:19-43)

హెచ్. మీ సహోదరులలో చిన్న చిన్న తప్పులను వెతక రాదు (7:1-5)

ఐ. విలువ తెలియని వారికి సత్యమును బోధించి కాలం వృధా చేయకుము (7:6)

జె. ప్రార్థించుటకు ప్రోత్సహించు (7:7-11)

IV. ముగింపు: ప్రసంగం యొక్క సారాంశం

ఎ. సారాంశమును సూచిస్తున్న వాక్యం (7:12)

బి. విధేయతకు సంబంధించిన హెచ్చరిక

సి. తప్పుడు విశ్వాసులను, తప్పుడు ప్రవక్తలను ఎట్లు గుర్తించుట (7:15-23)

డి. అవిధేయతను గురించిన చివరి హెచ్చరిక మరియు సారాంశం (7:24-27)

## యేసు తన జనులను ప్రోగుచేయుట

> ఆయన ఆ జనసమూహములను చూచి కొండయెక్కి కూర్చుండగా ఆయన శిష్యు లాయనయొద్దకు వచ్చిరి. అప్పుడాయన నోరు తెరచి ఈలాగు బోధింపసాగెను (మత్తయి 5:1-2).

యేసు ఆ "జనసమూహముల" నుండి దూరముగా వెళ్ళి ఆ కొండ ఎక్కుటను చూస్తే ఆ జనసంఖ్యను తగ్గించుటకొరకు ఆయన ఉద్దేశపూర్వకంగానే ఆ విధంగా చేశాడా అని అనిపిస్తున్నది. "ఆయన శిష్యులు ఆయన వద్దకు వచ్చిరి" అని చెప్పబడివుంది, అనగా ఆయన మాటలు వినుట కొరకు ఆకలితో ఉన్నవారు మాత్రమే కష్టపడి ఆ కొండ యెక్కి ఆయన వద్దకు చేరినట్లుగా అనిపిస్తున్నది. వీరినే "జనసమూహం" అని సంబోధించటం మనం 7:28లో గమనిస్తాం.

యేసు తన ప్రసంగం ప్రారంభించి శిష్యులతో మాట్లాడటం ఆరంభించాడు. ఆ మాటలను గనుక గమనిస్తే ఆయన బోధించాలనుకున్న ముఖ్య విషయము గురించి చూచాయగా మనకు అర్థమవుతుంది. కొన్ని నిర్ధిష్టమైన గుణాలున్న వారే దీవించబడతారు అని, ఏలయనగా ఆ నిర్దిష్టమైన గుణాలు పరలోకమునకు చేరువారికి ఉండను. ఇదే ఆయన ప్రసంగములోని

మూలాంశము. **పవిత్రులైన వారే దేవుని రాజ్యమునకు వారసులవుదురు**. ఇలాంటి వాక్యాలు 5:3-12లో చాలా సార్లు ప్రస్తావించబడటం గమనించవచ్చు .

ధన్యులైన వారని చెప్పటానికి యేసు కొన్ని లక్షణాలను విశదీకరించెను మరియు వారికి కొన్ని నిర్ధిష్టమైన దీవెనలు అనుగ్రహిస్తానని వాగ్దానము చేసెను. సూక్ష్మముగా పరిశీలించిన చదువరులకు ఒక విషయం గ్రహింపు కాదు, ఎందుకంటే ప్రతి క్రైస్తవుడు, క్రైస్తవుడైనంత మాత్రాన దీవింపబడిన వారు అని అపోహపడుతుంటారు. అన్ని రకాల విశ్వాసుల గురించి యేసు ప్రస్తావించటం లేదని సూక్ష్మముగా పరిశీలించు చదువరులకు అర్థమవుతుంది. **నిజమైన విశ్వాసులకు** మాత్రమే సంపూర్ణమైన దీవెన భవిష్యత్తులో పొంది దేవుని రాజ్యమునకు వారసులు కాగలరని ఆయన అర్థము. అదే విషయం ఈ దిగువున ఆయన మాటలనుబట్టి స్పష్టం అవుతుంది.

ఆత్మవిషయమై దీనులైనవారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది
దుఃఖపడువారు ధన్యులు; వారు ఓదార్చబడుదురు
సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతంత్రించుకొందురు
నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు
కనికరముగలవారు ధన్యులు; వారు కనికరము పొందుదురు
హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు
సమాధానపరచు వారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడెదరు
నీతినిమిత్తము హింసించబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది.

నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి (మత్తయి 5:3-12).

## దీవెనల మరియు గుణముల లక్షణములు

యేసు వాగ్దానము చేసిన దీవెనల గురించి మొదట గమనిద్దాం. దీవించబడినవారు 1. పరలోకరాజ్యమును పొందెదరు, 2. ఓదార్పుపొందెదరు 3. ఈ లోకమును పొందెదరు 4. తృప్తిపరచబడెదరు 5. దయపొందెదరు. 6. దేవుని చూచెదరు 7. దేవుని కుమారులుగా పిలువబడెదరు 8. పరలోక రాజ్యము వారికి సంక్రమించును.

నీతికోసం హింసించబడినవారు మరియు ఆత్మయందు దీనులైనవారు మాత్రమే దేవుని రాజ్యమును పొందుతారన్న విషయం మనం భావించాలని యేసు ఉద్దేశ్యమా? ఆత్మశుద్ధి కలిగినవారు మాత్రమే దేవుని చూచెదరా, శాంతి కాముకులు మాత్రమే దేవుని బిడ్డలుగ పిలువబడుదురా, అయితే వీరిలో ఎవరుకూడా దేవుని రాజ్యం పొందరా? శాంతి కాముకులు దయను పొందరా? దయగలిగిన వారు దేవుని కుమారులని పిలువబడరా? ఖచ్చితంగా ఇవన్నీ తప్పుడు అభిప్రాయాలు కాబట్టి వాగ్దానం చేయబడిన దీవెలన్ని ఒక గొప్ప దీవెనయొక్క పలు

అంశాలుగా ఉన్నవని అర్థం చేసుకొనవలెను. ఆ గొప్ప దీవెన, దేవుని రాజ్యము పొందుట.

ఇప్పుడు యేసు చెప్పిన వివిధ గుణములు గురించి గమనిద్దాం.

1. ఆత్మయందు దీనులు 2. దు:ఖపడువారు 3. సాత్వీకులు 4. నీతికొరకు ఆకలిదప్పులు గలవారు 5. కనికరముగలవారు 6. హృదయశుద్ధిగలవారు 7. సమాధానపరచువారు 8. హింసించబడువారు.

***హృదయమునందు కల్మషము లేనివారు దయలేకుండ ఉండగలరా? నీతి మూలమున హింసించబడువారు ఆ నీతి నిమిత్తము ఆకలి దప్పులు లేకుండ ఉండగలరా?*** అని ఈ విధంగా మనం ఆలోచించాలని యేసు కోరుకుంటున్నాడా? లేదు. దీవించబడినవారికి ఉండే లక్షణాలు అన్ని ఒకదాని కొకటి సంబంధించి వుంటాయి, అయితే వాటి శాతంలో మార్పు ఉండవచ్చు.

***యేసుని వెంబడించువారికి ఉండే లక్షణాలు పైన చెప్పబడిన వాటిలో స్పష్టముగా అర్థమవుతాయి.*** తన శిష్యులకు ఈ గుణాలను గురించి చెప్పి వారు దీవించబడ్డవారిని, రక్షణ పొందినవారు తప్పక ఒకరోజు పరలోకము చేరతారని యేసు చెప్పెను. ప్రస్తుతం వారనుభవిస్తున్న కష్టాలు అన్నీ గమనిస్తున్న ఈ లోకం, వారు దీవించబడ్డవారిని అనుకోకపోవచ్చు కాని దేవుని దృష్టిలో వారు దీవించబడ్డవారే.

యేసు చెప్పిన రీతిని అనుసరించనివారు ధన్యులని చెప్పబడరు, వారు పరలోకము స్వతంత్రించుకొనరు. శిష్యులనుగా తీర్చిదిద్దదలచిన ప్రతి దైవసేవకుడు ఈ విషయాలను తన సంఘస్తులకు చెప్పటం తన భాద్యతగా భావిస్తాడు.

## దీవించబడిన వారి లక్షణాలు

దీవించబడిన వారికుండే ఎనిమిది లక్షణాలను కొంత వరకు పరిశీలిద్దాం. ఉదాహరణకు "ఆత్మయందు దీనులైనవారు" గా ఉండుటలో విశేషమేమిటి? ఈ గుణం గురించి యేసు చెప్పుచున్నప్పుడు రక్షణకు అర్హుడైన వ్యక్తికి ఉండవలసిన ప్రప్రధమమైన లక్షణం దీనత్వం అని నేను గ్రహించాను. ఆ వ్యక్తి తన ఆధ్యాత్మిక లేమిని మొదట గుర్తించి ఒప్పుకొనవలెను ఆస్థితి నుండి రక్షించుటకు ఒక రక్షకుడు అవసరమను సంగతి అతను గుర్తించవలెను. అప్పుడే అతను రక్షణ పొందగలడు. ఇలా గుర్తించిన వ్యక్తులే యేసు చుట్టు గుమికూడి ఉండిరి. తమ పాపములను గ్రహించలేని గర్విష్టులైన ఇశ్రాయేలీయుల కంటే తమ ఆధ్యాత్మిక బీదరికమును గ్రహించి యేసు నొద్దకు చేరిన వారు ఎంతగానో దీవించబడిన వారు.

నిత్యరక్షణ పొందుటకు తాము తగిన వారమని అన్న ఆలోచన తప్పని ఈ మొదటి గుణం తెలుపుతోంది. తన్ను దేవునికి అర్పించుటకు ఏమి లేనివాడని నికృష్టుడని నీతిలేని వాడని గ్రహించిన వాడే నిజంగా దీవించబడినవాడని చెప్పవచ్చును (యెషయా 64:6).

యేసుచెప్పిన మాటలనుబట్టి ఎవరైన తన స్వయం కృషివల్ల స్వతహాగ ఈ గుణములు కలిగియుండుట లేక సంపాదించుకొనుట వీలవుతుందని చెప్పలేరు. జనులు ఈలాంటి గుణములు స్వతహాగ కలిగియుండరు, మరియు **దీవెన** పొందియుండరు. అంతయు

దేవుని కృపవల్ల సమకూడునని ఈ భూమిపై జీవితులైయున్నవారి కొరకు దేవుడు చేసినమేలు కారణంగా వారు దీవించబడుట మరియు పరలోకమును పొందుట దైవానుగ్రహమని గమనించాలి. నాలో కూడా ఇలాంటి లక్షణాలు కనబడినపుడు ఇది నా గొప్పతనం కాదు కాని, దేవుని కృపవల్లే ఇది జరిగిందని నేను గుర్తుంచుకోవాలి.

## దుఃఖించువారు

పరలోక మార్గమునకు అవసరమైన మొదటి గుణం లాగునే "దుఃఖించువారు ధన్యులు" (మత్తయి 5:4) రెండవ గుణం అర్థవంతంగా చెప్పబడింది. ఇక్కడ యేసు హృదయమందు పశ్చాత్తాపమును గురించి చెప్పుచున్నట్లు అన్పిస్తున్నదా? నేను ఆవిధంగానే భావిస్తున్నాను ఎందుకంటే దైవచిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారుమనస్సును కలుగజేయును అని (2కొరింథీ 7:10)లో వ్రాయబడి ఉన్నది కనుక. యేసు దుఃఖించుచున్న సుంకరి గురించి ప్రస్తావించటం గమనిస్తే దుఃఖించువారు దీవించబడుదురు అనుటకు ఇతనొక ఉదాహరణ. "అతడు మందిరము నందు తలవంచి గుండెలు బాదుకొనుచు దేవుని దయ కొరకు విలపించుచుండెను. అటువలెకాక అక్కడే వున్న పరిసయ్యుడు ఎంతో గర్వంగా నేను వారానికి రెండుసార్లు ఉపవాసముంటున్నానని, దశమభాగము ఇస్తున్నానని, గర్వంగా దేవునికి గుర్తుచేస్తూ ప్రార్థిస్తున్నాడు. కాని సుంకరి పాపక్షమాపణ పొంది అక్కడ నుంచి నిష్క్రమించెను. ఈ కథలో సుంకరి ఆశీర్వదించబడెను; పరిసయ్యుడు ఆశీర్వదించబడలేదు" (లూకా18:9-14). యేసు మాటలను వినుచున్నవారిలో కొందరు పరిశుద్ధాత్మ ప్రభావముతో దుఃఖించు చున్నారని నా అనుమానము. వారు పరిశుద్ధాత్మ యొక్క ఓదార్పును పొందుదురు.

పశ్చాత్తాపముతో అప్పుడే క్రీస్తు దరిచేరుచున్న వ్యక్తి యొక్క దుఃఖమును గూర్చి యేసు చెప్పకుండినచో దేవుని ప్రేమపై తిరుగుబాటు చేయుచున్న ప్రపంచమును, నిత్యము ఎదుర్కొనుచున్న నిజమైన విశ్వాసుల దుఃఖమును, ఆయన వర్ణించుచుండిరి. పౌలు దీనిని, "బహు దుఃఖము మరియు తన హృదయములో మానని వేదన" గా వ్యక్తపరచెను (రోమా 9:2).

## సాత్వికులు

మూడవ లక్షణమైన సాత్వికము కూడ పరిశుద్ధాత్మ ఒసగు ఫలములలో నొకటిగా లేఖనములలో ప్రకటించబడినది (గలతీ 5:22-23). సాత్వికము అనునది స్వయముగా అలవరచుకొనే లక్షణము కాదు. దేవుని దయనొందినవారు పరిశుద్ధాత్మతో నిండియున్నవారు సాత్వికమైన లక్షణమును పొందుతారు. వారు ఒకనాడు ఈ భూలోకమును స్వతంత్రించుకొందురు. దేవుడు సృష్టించు నూతన భూమిపై నీతిమంతులు నివసింతురు. క్రైస్తవులైనప్పటికీ కఠిన స్వభావులు క్రూరస్వభావులు దీవించబడజాలరు.

## నీతికొరకు తపించువారు

నాల్గవ లక్షణమైన నీతికొరకు ఆకలిదప్పులు కలిగియుండుట అనునది తిరిగి జన్మించిన వాని హృదయములో దేవుడనుగ్రహించే కాంక్షగా తెలియజేస్తోంది. అతడు ఈ

ప్రపంచములోని అవినీతిని గూర్చియు మరియు తనలోని మిగిలియున్న అవినీతిని గూర్చియు దుఃఖపడును. అతడు పాపమును ద్వేషించును (కీర్తన 97:10; 119:128, 163) మరియు అతడు నీతిని ప్రేమించును.

లేఖనమందు ***నీతి*** అనేమాటకు అనువాదం చేసినప్పుడు క్రీస్తు మనకు చెప్పిన విధముగా అర్థం అవదు. దేవుని నిబంధన ప్రకారం నీతిగా జీవించుట అనే అర్థం వస్తుంది. క్రీస్తు ఈ వాక్యం చెప్పినప్పుడు ఆయన ఉద్దేశ్యం కూడా అదే. ఎందుకంటే క్రైస్తవుడైయున్నవాడు తనకు కలిగియున్న దాని గురించి తపించాల్సిన అవసరమేమున్నది. పరిశుద్ధాత్మయందు నూతన జీవం పొందినవారు నీతిగా జీవించుటకు తపింతురు, మరియు వారి తపన తీర్చబడునని వాగ్దానం పొంది యున్నారు (మత్తయి 5:6). వారియందు దేవుడు కృపచేత ప్రారంభించిన కార్యమును ఆయనే ముగించునని ఖచ్చితంగా చెప్పవచ్చు (ఫిలిప్పీ 1:6).

ఇక్కడ యేసు చెప్పినమాటలను చూస్తే ఆయన క్రొత్త భూమి గురించియు మరియు " ఆ క్రొత్త భూమియందు నీతి నివసించును" (2పేతురు 3:13)అన్న దాని గూర్చియు చెప్పినట్లుగా అనిపిస్తున్నది. అప్పుడు అక్కడ పాపమనేదే ఉండదు. అందరూ దేవుని హృదయ పూర్వకంగా ప్రేమింతురు మరియు తమ పొరుగువారిని వారివలె ప్రేమింతురు. ఇప్పుడు మనలో నీతికొరకు తపించు వారు అప్పుడు తృప్తిపరచబడుదురు. అప్పుడు మన హృదయ పూర్వక ప్రార్థన నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక అన్న ప్రార్థన ఆలకించబడి నెరవేరుతుంది (మత్తయి 6:10).

## కనికరముగలవారు

కృపగల దేవుని యందు పునర్జన్మ పొందిన వారు ఈ దయాగుణం పొందియుందురు. దయాగుణం లేని వారు దేవునిచే దీవించబడక ఆయన కృపకు భాగస్తులు కాలేరు. ఇది యేసు చెప్పిన ఐదవగుణం. యేసు శిష్యుడు యాకోబు కూడా ఈ విషయాన్ని నొక్కి వక్కాణించాడు. "కనికరము చూపని వాడు కనికరము లేని తీర్పుపొందును" (యాకోబు 2:13). దేవుని నుండి కనికరములేని తీర్పు పొందినవాడు స్వర్గమునకు వెళతాడా లేక నరకమునకు వెళతాడా?[36] తప్పనిసరిగా నరకమునకే పంపబడతాడు.

ఒక సేవకుడు తన యజమాని నుండి చాలా దయపొంది వుండెను కాని తన తోటి వారియందు దయలేకుండ ప్రవర్తించు చుండెను. ఈ విషయం యజమాని తెలుసుకో గానే అతనిని అతను అప్పువున్న వారికి అప్పజెప్పి అతనిని తన అప్పులను కట్టమని హింసకు గురిచేసెను. ఇదివరలో అతను చేసిన అప్పును మరల తిరిగి కట్టమని శాసించెను. ఈ కథను తన శిష్యులకు యేసు చెప్పి వారించెను. మీలో ప్రతివాడు తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నీ పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీయెడల చేయుననెను (మత్తయి

[36] ఆసక్తికరమైన విషయమేమిటంటే యాకోబు పత్రికలోని తరువాతి వచనం ఈ విధంగా వుంది, "నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పినయెడల ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాసమతని రక్షింపగలదా? (యాకోబు 2:14)

18:35). క్షమాపణ కోరిన సోదరునిగాని సోదరినిగాని క్షమించనియెడల ఇదివరలో క్షమించబడిన మన పాపములు క్షమించబడవు. మనం పూర్వం చేసిన అప్పులు క్షమించబడినప్పటికి అవి మరల కట్టులాగున మనము హింసకు గురికాగలం. ఆ అప్పులను ఎప్పటికి చెల్లించ లేము మరియు హింసకు గురి అగుదుము. ఇది స్వర్గమని నాకనిపించుట లేదు. మరల చెబుతున్నాను కనికరము లేని వారు దేవుని కనికరము పొందలేరు. వారు దేవుని దీవెన పొందలేరు.

## హృదయశుద్ధిగలవారు

పరలోకమార్గమునకు అవసరమైన ఆరోగుణము హృదయశుద్ధి కలిగియుండుట. క్రైస్తవులుగా చలామణి అవుచున్నవారి వలె క్రీస్తును నిజముగా వెంబడించు వారు పైకి పవిత్రులుగా కనిపించరు. దేవుని కృపచేత వారి హృదయము పవిత్రతతో నిండి ఉంటుంది. వారు తమ హృదయములతో దేవుని ప్రేమించుచుందురు. అది వారి ధ్యానమును మరియు ఉద్దేశాలను సత్యమార్గములోనికి నడుపుచుండును. ఇటువంటి వారు దేవుని చూచెదరని యేసు వాగ్దానము చేసాడు.

తిరిగి నేను ఇక్కడ ఒకటి ప్రశ్నించుచున్నాను: హృదయశుద్ధిలేని క్రైస్తవ విశ్వాసులు దేవుని చూడలేరా? వారితో దేవుడు, "నీవు పరలోకానికి రావచ్చు కాని నీవు నన్ను ఎప్పటికీ చూడలేవు" అని అంటాడా? లేదు పరలోకమునకు వెళ్ళే ***ప్రతి*** నిజమైన క్రైస్తవుడు హృదయ శుద్ధిగలవాడై ఉంటాడు.

## సమాధానపరచువారు

సమాధానకర్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. వీరు దేవుని కుమారులుగా పిలువ బడుతారు (గలతీ 3:26). ఈ వాక్యంలో యేసు ఈ విధంగా ప్రస్తావించినప్పుడు యదార్థవంతంగా ఆయనను అనుసరించు వారు దేవుని కుమారులని ఆయన అంతరార్థం. పరిశుద్ధాత్మ అనుగ్రహం పొందినవారు సమాధానకర్తలుగా వున్నారని మూడు రకాలుగా చెప్పవచ్చును 1. వారు దేవునితో సమాధానపడి ఉందురు ఎందుకంటే ఇదివరలో దేవునికి వ్యతిరేకులుగా ఉండిరి (రోమా 5:10).

2. వారు వీలయినంతవరకు ఇతరులతో సమాధానముగా జీవింతురు. వీరు తగాదాల జోలికి పోకుండ అభిప్రాయబేధాలు పడకుండ ఉండటం వీరి నైజం. తగాదాలు పడువారు, అసూయపరులు, కోపిష్టులు వివాదమును పెంచువారు దేవుని రాజ్యమునకు అర్హులుకారు అని పౌలు వ్రాసెను (గలతీ 5:19-21). నిజమైన విశ్వాసులు ఇతరులతో వ్యవహరించేటప్పుడు కొంత ఇబ్బందిపడినా సరే తగాదా పడకుండ సమాధానం కోరి వ్యవహరిస్తారు. (మత్తయి 5:23-24,1 యోహాను 4:20) లో వారి సోదరులను ప్రేమించలేని వారు దేవునితో సమాధానముగా ఎటుల ఉండగలరు అని వ్రాయబడి ఉంది.

3. క్రీస్తును నిజముగా అనుసరించువారు సువార్తను ప్రకటించుచు ఇతరులు దేవునితో సమాధానపడుటకు మరియు తోటి వారితో సమాధానపడుటకు సహాయపడుచుందురు. బహుశా కొండపై యేసు చేసిన ప్రసంగములోని వాక్యము యాకోబు 3:8లో, "నీతి ఫలము సమాధానము

చేయు వారికి సమాధానమందు విత్తబడును" ఈ విషయం సూచింపబడింది.

## హింసించబడువారు

నీతిమూలముగ హింసించబడువారు ధన్యులు అని యేసు చెప్పినప్పుడు ఆయన అర్థం నీతిమంతులుగా జీవించుచున్నవారి గురించి, అంతేకాని క్రీస్తు వలన నీతి మార్గము వారికి సంక్రమించింది అనుకునే వారి గురించి కాదు. క్రీస్తు ఆజ్ఞలను పాటించు వారిని అన్యులు హింసించుదురు. వారు దేవుని రాజ్యము పొందెదరు.

ఇక్కడ యేసు ఎటువంటి హింస గురించి ప్రస్తావించు చున్నారు? చిత్రహింస, హతసాక్షులు గురించా? కాదు. ఆయన కారణంగా ప్రత్యేకముగ అవమానించబడటం వ్యతిరేకముగ మాట్లాడటం. ఇది తిరిగి ఆ వ్యక్తి నిజమైన క్రైస్తవుడని సూచిస్తున్నది. ఈ విషయాన్ని అన్యులు తేలికగా గ్రహిస్తారు లేకపోతే వారు అతని పట్ల చెడు పలకరు. ఎంతమంది క్రైస్తవులు ఈ విధంగా గుర్తించబడుతున్నారు? అన్యులకి వారికి తేడా ఉంటుందా? ఒక్కరూ వారికి వ్యతిరేకంగా మాట్లాడుటలేదు, అంటే వారు నిజమైన క్రైస్తవులు కారు. (లూకా 6:26) లో సూచించినట్లుగా యేసు చెప్పినట్లుగా జనులు మీ గురించి మంచిగా మాట్లాడినప్పుడు మీలోని పొరపాటు గ్రహించండి. ఎందుకంటే మీలో నిజమైన విశ్వాసము లేదని గ్రహించండి. నిజమైన క్రైస్తవులను ఈ ప్రపంచం ద్వేషిస్తుంది (యోహాను 15:18-21; గలతీ 4:29; 2తిమోతి 3:12, 1యోహాను 3:13-14)

## ఉప్పు మరియు వెలుగు

ఒకసారి యేసు తన శిష్యులను ఉద్దేశించి వారు మారుమనస్సు పొందియున్నారని ధన్యులని వారు దేవుని రాజ్యం పొందటం ఖాయమని వారికి నిశ్చయం కలిగించాడు. వారు ఆధ్యాత్మికంగా మేకల వంటివారని ఈనాటి బోధకులు రక్షణ గురించి చెప్పునప్పుడు, వారు ఎలా జీవించినప్పటికీ దేవుని కృపకు పాత్రులగుదురని పదే పదే నమ్మించుచుందురు. ఈ విషయాన్ని యేసు తన శిష్యులకు చెప్పుచు శాశ్వత రక్షణ కోల్పోయే ప్రమాదమున్నదని వారిని హెచ్చరించెను.

(మత్తయి 5:13-16)

మీరు ఉప్పుగా మారండి, కాంతిగా మారండి అని యేసు తన శిష్యులకు చెప్పలేదు, కాని మీరు సారవంతంగాను మరియు కాంతివంతముగాను ఉన్నారు అలాగే కొనసాగండి మరియు మీ కాంతిని దాచకండి ఆ వెలుగును ప్రసరించనియ్యండి. ఈనాటి ప్రసంగాలలో నిజమైన క్రైస్తవులుగా చెప్పాలంటే వారు సారవంతులుగా, కాంతివంతులుగా ఉండటం ఎంత అవసరం? అలా లేకపోతే వారు క్రీస్తు యొక్క శిష్యులు కాలేరు పరలోకం పొందలేరు.

యేసు జీవించి ఉన్నప్పుడు ఆ కాలంలో మాంసము చెడిపోకుండా ఉప్పును వాడేవారు. ఈనాడు నిజమైన క్రైస్తవులమై ఉండి మనము పాపముతో నిండి ఉన్న ఈ ప్రపంచము కుళ్ళిపోకుండా పాడైపోకుండా ఉప్పులాగా మనము ఉపయోగపడాలి అంతేకాని ఈ ప్రపంచాన్ని చూసి మన బాధ్యతలను విస్మరిస్తే మనవల్ల ఏమి ఉపయోగం వుండదు. అందుకే క్రీస్తు

(5:13) సారవంతులుగా కొనసాగండి మీ ప్రత్యేకతను కాపాడుకొని వుంచండి అని హెచ్చరించెను. మీ చుట్టువున్న ప్రపంచంలో ప్రత్యేకులుగా కొనసాగండి లేకపోతే మీ విలువ నీరుగారిపోయి వ్యర్థమగును. నూతన నిబంధనలో, విశ్వాసులై ఉన్న వారు త్రోవ తప్పే ప్రమాదం ఉంది, కాబట్టి వారి కొరకు ఇది ఒక స్పష్టమైన హెచ్చరిక. యేసు ననుసరించువారు యేసు చెప్పిన మార్గంలోనే నడుచు చుందురు లేనియెడల వారు యేసు ననుసరించువారు కాలేరు

క్రీస్తును నిజముగా అనుసరించు వారు ఈ ప్రపంచములో కాంతి వలె ఉందురు. కాంతి వెలుగుచుండును. అది వెలగని యెడల కాంతి కాదు. ఆ ప్రకారంగానే మనము చేసే మంచి పనులు కాంతిని పోలి ఉంటాయి (మత్తయి 5:16). ఈ విషయం చెప్పినప్పుడు ఎవరైతే మంచి పనులు చేస్తుంటారో ఆ మంచితనము ఇతరుల నుండి దాచ వద్దని యేసు సూచిస్తున్నారు. మనము చేసే మంచి పనుల్లో మంచి తనము దేవుని కృపను చాటుతుంది. దేవునితో మానవుని సహకారము ఒక చక్కటి అందమైన సమతుల్యాన్ని చూడవచ్చు, ఎందుకంటే దేవుని కృప మన సహకారము ఉంటేనే ఎవరైన పరిశుద్ధతను కలిగివుంటారు.

## ఆజ్ఞలకు, క్రీస్తు ననుసరించు వారికి గల సంబంధం

(NASB లో) ఈ నూతన లేఖన భాగము చాలా గొప్ప ప్రాముఖ్యత గలది. ఇది క్రీస్తు తను కొండపై చేసిన ప్రసంగములోని శేష భాగము:

> ధర్మశాస్త్రమైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు. ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. కాబట్టి యీ యాజ్ఞలలో మిగుల అల్పమైన యొకదానినైనను మీరి, మనుష్యులకు అలాగున చేయ బోధించువాడెవడో వాడు పరలోకరాజ్యములో మిగుల అల్పుడనబడును; అయితే వాటిని గైకొని బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో గొప్పవాడనబడును. శాస్త్రుల నీతికంటెను పరిశయ్యుల నీతికంటెను మీ నీతి అధికము కానియెడల మీరు పరలోకరాజ్యములో ప్రవేశింపనేరరని మీతో చెప్పుచున్నాను.(మత్తయి 5:17-20)

తన వద్దనున్న జనసమూహానికి యేసు ప్రసంగించు చున్నప్పుడు వారిలో కొంత మంది పొరబడుచున్నారని తెలిసే ఈ విషయం గురించి ఆయన హెచ్చరించెను. శాస్త్రులను పరిసయ్యులను కఠినంగా యేసు హెచ్చరించటం గమనించి యేసు ఆ ఆజ్ఞలను రద్దుపరచు చున్నట్లు అనుకునే ప్రమాదం ఉన్నది.

ఇలా అనుకోకుండా ఉండటానికి యేసు తన శిష్యులకు ఆ విషయం గురించి స్పష్టంగా చెప్పెను. పాత నిబంధన రూపుదిద్దుకొనుటకు దైవికంగా తనే కారణమైనప్పుడు

దానిని ఆయనే ఎందుకు రద్దుచేస్తాడు. ఆయన మోషే ద్వార ప్రవక్తల ద్వార చెప్పినవి రద్దుచేయక వాటిని **నెరవేర్చునని** ఆయన శిష్యులకు అర్థమయ్యేలాగ యేసు చెప్పెను.

ఆయన మోషే ద్వారా ప్రవక్తల ద్వార చెప్పిన మాటలు ఎటుల నెరవేర్చును? యేసు ఆ మాటలన్నింటిని నెరవేర్చినప్పటికి, ఆయన ముఖ్య ఉద్దేశ్యము, వేరుగా నుండెను. అక్కడ ఆయన చెప్పిన సందర్భం గమనిస్తే ప్రతిచిన్న అక్షరము పొల్లుపోకుండా, ఆజ్ఞలను శిరసావహించటం గురించి అని గమనించాలి.

"ఆయన విధేయతతో కూడిన జీవితము మరియు ప్రాణత్యాగమును (రోమా 8:4) చూసి కొందరు, మనకొరకు మనతరపున ఆయన అలాచేసాడని అపోహపడుతుంటారు. అయితే అది పొరపాటు, అచ్చట యేసు ఆ తర్వాత వచనములో ఆజ్ఞ నెరవేర్చటములో ఆయన జీవితం గురించి గాని మరణం గురించి గాని చెప్పలేదు. "భూలోకము పరలోకము గతించినప్పటికీ" ఆజ్ఞ నిలిచి వుండునని మరియు "అంతయు నెరవేరునని" ఆయన శిలువపై మరణించి మరల సజీవుడై లేచిన తర్వాత చాలా కాలము తరువాత విషయాన్ని గురించి ఆయన ప్రస్తావనచేసెను. ఆయన ఆజ్ఞలు, ప్రజలు అన్వయించుకొనే రీతిని బట్టికూడా పరలోకంలో వారి స్థానము తగ్గట్టుగా ఉంటుంది. (19వ) మరియు ప్రజలు సద్దూకయ్యులు మరియు పరిసయ్యులకంటే కూడా ప్రజలు  ఆజ్ఞలకు లోబడివుండాలి లేనిచో వారు పరలోకరాజ్యం వెళ్ళరు(20వ)

వాస్తవంగా మెస్సీయాను గూర్చిన ప్రవచనములు, ధర్మశాస్త్రం యొక్క ఛాయలను నెరవేర్చటమే కాక మనతరపున ధర్మశాస్త్రము యొక్క నిబంధనలను నెరవేరుస్తూ, యేసు ప్రవక్తలు చెప్పినది **చేస్తూ,** మరియు ఆజ్ఞలను **పాటిస్తూ** తన ప్రజల గురించి కూడా ఆలోచిస్తూ వుండెను. ధర్మశాస్త్రము పట్ల దేవునికున్న నిజమైన అసలైన ఉద్దేశాన్ని తెలియజేస్తూ దానిని నెరవేర్చెను. ప్రజలకు దానిని విశదపరుస్తూ, వివరిస్తూ ధర్మశాస్త్రము విషయములో ప్రజలకున్న అవగాహన లోపాన్ని సరిదిద్దుతూవచ్చెను.[37] 17వ వచనంలో నెరవేర్చుట అని తర్జుమా చేయబడిన గ్రీకు పదము నూతన నిబంధనలో పూర్తిచేయుట, ముగింపు, నింపుట మరియు నెరవేర్చుట అను పదాలుగా కూడా తర్జుమా చేయబడింది. యేసు చేయబోయేది కూడ అదే నాలుగు వాక్యముల తరువాత అది ప్రారంభమవుతుంది.

ప్రవచనములను, ఆజ్ఞలను రద్దుచేయుటకు యేసు రాలేదు. వాటిని నెరవేర్చుటకే అనగా, "సంపూర్ణం చేయుటకే" అయన వచ్చెను. కొండమీది ప్రసంగంలోని ఈ భాగమును

[37] "కట్టడలు ఆచారాలను గూర్చిన ధర్మశాస్త్రము" అదేవిధంగా"నీతిని గూర్చిన ధర్మశాస్త్రము" అని చెప్పబడుతున్న వాటి విషయములో ఇది సత్యము. ఈ కట్టడలు ఆచారాలకు గూర్చిన ధర్మశాస్త్ర విషయములో తన నెరవేర్పును గూర్చి ఆయన ఎంత వివరించినప్పటికీ దాని గురించిన జ్ఞానం అపొస్తలులకు ఆయన పునరుత్థానం తరువాత పరిశుద్ధాత్ముని ద్వార అనుగ్రహించబడినది. ఈ క్రొత్త నిబంధన క్రింద జంతు బలులు ఇవ్వనవసరం లేదని, దీనిని బట్టి మనకు తెలుస్తోంది, ఎందుకంటే యేసుక్రీస్తే మనందరి కొరకు  బలియైన దేవుని గొఱ్ఱెపిల్ల కాబట్టి. పాత నిబంధనలోని ఆహారనియమాలను గూర్చిన ధర్మశాస్త్రం కూడా మనం అనుసరించవలసిన అవసరం లేదు ఎందుకంటే ఆహార పదార్థములన్నియు పవిత్రమైనవి అని యేసు ప్రకటించాడు కాబట్టి (మార్కు 7:19). మన గురించి విజ్ఞప్తి చేయుటకు ఈ లోకంలో ఇక ప్రధాన యాజకుడు అవసరం లేదు ఎందుకనగా (తరువాయి భాగం పక్క పేజీ లో చూడుము)

నేను బోధించునప్పుడు నేను తరచుగా సగం నీటితో ఉన్న గ్లాసును చూపుతూ ధర్మశాస్త్రము ద్వారనూ మరియు ప్రవక్తల ద్వారనూ దేవుడు బయలుపరచిన దానికి ఒక ఉదాహరణగా నేను ఆ గ్లాసును చూపుతూ ఉంటాను. ధర్మశాస్త్రమును గాని ప్రవక్తల ప్రవచనములను గాని రద్దుచేయుటకు యేసు రాలేదు (ఇది చెబుతున్నప్పుడు, సగం నీటితో వున్న ఆ గ్లాసును విసిరేస్తున్నట్లుగా నటిస్తాను). కాని ఆయన ధర్మశాస్త్రమును మరియు ప్రవక్తల ప్రవచనములను నెరవేర్చెను (ఆ సమయములో ఒక సీసాడు నీళ్ళు తీసుకొని ఆ గ్లాసు అంచువరకు నింపుతాను). యేసు ఎందుకు వచ్చెను అన్నది అర్థముచేసుకొనుటకు ఈ రకమైన ఉదాహరణతో కూడిన బోధన ప్రజలకు బాగుగా సహాయపడుతుంది.

## ధర్మశాస్త్రమును పాటించుట యొక్క ప్రాముఖ్యత

ధర్మశాస్త్రములోని ఆజ్ఞలను పాటించుటలో మరియు ప్రవక్తల ప్రవచనము గురించి యేసు ఎక్కడా వ్యతిరేకంగా చెప్పలేదు. ఆయన తన శిష్యులు వాటిని పాటించాలని ఆశించాడు. ఆజ్ఞలను పాటించుట ఎప్పుడూ ముఖ్యమే. వాటిని పాటించేరీతిని బట్టే పరలోకములో మన స్థానముండును: "కాబట్టి ఈ ఆజ్ఞలలో మిగుల అల్పమైన యొకదానినైనను మీరి, మనుష్యులకు అలాగున చేయ బోధించువాడెవడో వాడు పరలోకరాజ్యములో మిగుల అల్పుడనబడును, అయితే వాటిని గైకొని బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో గొప్పవాడనబడును" (మత్తయి 5:19).

ఇప్పుడు 20వ వచనంకు వద్దాం: "శాస్త్రుల నీతికంటెను పరిసయ్యుల నీతికంటెను మీ నీతి అధికము కానియెడల మీరు పరలోకరాజ్యములో ప్రవేశింపనేరరని మీతో చెప్పుచున్నాను"

ఇది క్రొత్త ఆలోచన కాదు, అంతకు ముందు వచనములకు సంబంధించిన ముగింపు భాగము. ఆజ్ఞలను పాటించుట ఎంత ముఖ్యం? ***పరలోక రాజ్యములో ప్రవేశించుటకు పరిసయ్యులు మరియు శాస్త్రుల కంటే మేలైనరీతిలో వాటిని పాటించవలెను. పరిశుద్ధులు మాత్రమే దేవుని రాజ్యమును స్వతంత్రించుకొందురు*** అన్న తన ఉద్దేశ్యాన్ని తిరిగి యేసు ఇక్కడ చూపుతున్నాడు.

యేసు బోధకు వ్యతిరేకంగా శిష్యులను తయారుచేయు దైవసేవకుడు, శాస్త్రులు మరియు పరిసయ్యుల నీతికంటే గొప్పగాలేని వారితో వారు రక్షణను కలిగియుంటారు అన్న నమ్మకాన్ని వారిలో ఎన్నటికీ కలిగించకూడదు.

---

యేసే ఇక మనకు ప్రధాన యాజకుడు. కట్టడలు ఆచారాలను గూర్చిన ధర్మశాస్త్రం వలెకాక, నీతిశాస్త్రంలో ఏవీ కూడా యేసు చనిపోక ముందు కాని, పునరుత్థానము తరువాత గాని ఎప్పుడు కూడా మార్చి చెప్పలేదు. దానికన్నా కూడా ఆయన తన సమ్మతమును కూడా తెలియజేస్తూ దేవుని ఆజ్ఞలను విశదీకరించి చెప్పాడు. ఆయన పునరుత్థానము తరువాత పరిశుద్ధాత్మ యొక్క ప్రేరేపణ ద్వారా అపొస్తలులు కూడా అదేవిధంగా చెప్పారు. మోషే ధర్మశాస్త్రంలోని నీతి సూత్రాలు, క్రొత్త నిబంధన ధర్మశాస్త్రం, అనగా క్రీస్తు ధర్మశాస్త్రంలో చేర్చబడ్డాయి. మోషే ధర్మశాస్త్రం క్రింద ఉన్న యూదులతో యేసు ఆ రోజున మాట్లాడిన విషయం గుర్తుంచుకోండి. మత్తయి 5:17-20లోని ఆయన మాటలకు, ఆయనకు బయలు పరచబడిన దానిని బట్టి అర్థం చెప్పబడుతుంది.

## ఎటువంటి నీతి గురించి యేసు మాట్లాడుతున్నాడు?

శాస్త్రులు మరియు పరిసయ్యుల కంటేకూడా నీతిమంతులుగా వుండమని యేసు ప్రస్తావిస్తున్నప్పుడు చట్టబద్ధమైన నీతి మనకు ఉచిత బహుమతిగా ఇవ్వబడిందని ఆయన చెప్పటంలేదా? లేదు ఆయన ఆ విధంగా చెప్పటం లేదు. మొదటిది ఆ సందర్భము ఈ వివరణకు సరిపోదు. ఈ వ్యాఖ్యానమునకు ముందు ఆ తరువాత (కొండమీది ప్రసంగం మొత్తం) యేసు, ఆజ్ఞలను శిరసావహించటం అనగా నీతిమార్గమున జీవించుటను గురించే బోధిస్తూ ఉన్నాడు. ఆయన మాటలలోని సహజమైన భావం ఏమిటంటే మనము శాస్త్రులు మరియు పరిసయ్యుల కంటే నీతిమంతులముగా ఉండాలి. యేసు తన సొంత శిష్యులను కాక పరిశయ్యులను శాస్త్రులను ఉపమానముగా తీసుకోవటం ఎంత అసంగతముగా ఉన్నది? పరిశయ్యులు శాస్త్రులు పాపం చేస్తున్నప్పుడు యేసు వారిని ఖండించాడు గాని అదే పాపం శిష్యులు చేస్తున్నప్పుడు వారిని ఖండించలేదు ఎందుకంటే వారు "రక్షణ ప్రార్థన" చేస్తున్నారు కనుక అని అనుకోవటం ఎంత అవివేకం! [38]

మన సమస్య ఏమిటంటే ఆ వచనంలో ఉన్న స్పష్టమైన అర్థాన్ని మనం అంగీకరించలేము ఎందుకంటే అది చట్టబద్ధంగా అనిపిస్తున్నది కనుక. కాని మనకున్న అసలైన సమస్య ఏమిటంటే అపాదించబడిన నీతికి మరియు క్రియాపూర్వకమైన నీతిమార్గమునకు మధ్య ఉన్న విడదీయలేని సంబంధమును అర్థం చేసుకోలేకపోతున్నాం. అపొస్తలుడైన యోహాను దీనిని అర్థంచేసుకొని, ఈ విధంగా వ్రాశాడు: "చిన్నపిల్లలారా, యెవనిని మిమ్మును మోసపరచనీయకుడి. ఆయన నీతింతుడైనట్టు నీతిని జరిగించు ప్రతివాడును నీతిమంతుడు" (1యోహాను 3:7). అంతేకాక మనం నూతన జన్మకు మరియు క్రియాపూర్వకమైన నీతికి మద్యవున్న సంబంధమును యోహాను అర్థంచేసుకున్నట్లుగా అర్థం చేసుకోలేకపోతున్నాం: "ఆయన నీతిమంతుడని మీరెరిగియున్న యెడల నీతిని జరిగించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టియున్నాడని యెరుగుదురు" (1యోహాను 1:29).

యేసు 5:20 తాను చెప్పినదానికి ఈ విధంగా చేర్చి ఉండవచ్చు, "నీవు పశ్చాత్తాపం పొంది, నిజముగా తిరిగి జన్మించినట్లయితే, నీ విశ్వాసం ద్వార నీతి అనెడి నా ఉచిత బహుమానం పొందుతావు, నీలో జీవిస్తున్న నా ఆత్మ శక్తితో నీవు సహకరించితే, నీ క్రియాపూర్వకమైన నీతి పరిసయ్యులు మరియు శాస్త్రుల నీతి కంటేకూడా గొప్పగా ఉంటుంది."

## పరిసయ్యులు మరియు శాస్త్రులకంటే పరిశుద్ధులుగా ఉండుట ఎట్లు?

మత్తయి 5:20లో యేసు చేసిన వ్యాఖ్యానానికి ప్రత్యుత్తరంగా మన మనస్సులో ఈ ప్రశ్న మెదలటం సహజం: అసలు శాస్త్రులు, పరిశయ్యులు ఎంతవరకు నీతిమంతులు?

[38]యేసునందు మనం విశ్వసించినందున మనం పొందెడి చట్టపరమైన ఆరోపించబడుతున్న నీతి గురించి యేసు మాట్లాడుతున్నట్లయితే, ఆయన దీని గురంచి ఎందుకు సూచించలేదు? విద్యలేని పామరులు అర్థం చేసుకోలేని ఈ విషయాన్ని ఆయన ఆయన ఆరోపించబడతున్న నీతి గురించి మాట్లాడుతున్నాడు అన్నది ఎప్పటికీ గ్రహించలేని ఈ విషయాన్ని ఆయన వారితో ఎందుకు చెప్పాడు?

దానికి జవాబు: వారు అవలంభిస్తున్న నీతి దేవుని దృష్టిలో ఉన్నతమైనది మాత్రం కాదు.

"అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు సున్నముకొట్టిన సమాధులను పోలియున్నారు. అవి వెలుపల శృంగారముగా అగపడును గాని లోపల చచ్చినవారి యెముకలతోను సమస్త కల్మషముతోను నిండియున్నవి" (మత్తయి 23:27). వారు బాహ్యంగా నీతిపరులుగా కనిపించినప్పటికీ, అంతర్గతంగా చెడ్డవారు. వారు ధర్మశాస్త్రాన్ని ***అక్షరసత్యంగా*** అవలంభిస్తారు కాని అందులోని ఆత్మను ***నిర్లక్ష్యం*** చేస్తున్నారు. వారు తరచూ దేవుని ఆజ్ఞలను తమకు అనుకూలంగా మార్చుకుంటూ లేదా వక్రీకరిస్తూ తమను తాము నీతిమంతులుగా తీర్చుకుంటారు.

పరిసయ్యుల గురించి, శాస్త్రుల గురించి, వారవలంభించే ఆజ్ఞపాలన రీతిలోనున్న అంతర్గతమైన పొరపాటును పదేపదే కొండమీది ప్రసంగంలో యేసు ప్రస్తావించటం జరిగింది. దేవుని ఆజ్ఞలను ఆయన మరల ఒకొక్కటి చెప్పుచు, అక్షరం పొల్లుపోకుండా పాటించటానికి ఆత్మశుద్ధితో పాటించటానికిగల తేడాను చూపుతున్న పరిసయ్యులు మరియు శాస్త్రుల నాటకీయతను తప్పుడు బోధను బహిర్గతం చేసాడు. ఇవన్నిచెప్పి తన శిష్యులు ఆజ్ఞబద్దంగా ఎలానడుచుకోవాలో వివరించి చెప్పాడు.

యేసు ప్రతి ఉదాహరణను "మీరు వినే ఉంటారని" మొదలు పెట్టడం మనం గమనిస్తాం ఎందుకంటే పాతనిబంధనలోని విషయాలు గురించి శాస్త్రులు మరియు పరిసయ్యులు 'సినగాగుల' యందు పాతనిబంధన ప్రతులు చదివి వినిపించేవారు. వినేవారు పరిసయ్యులుగాని శాస్త్రులుగాని చెప్పేమాటలు వ్యక్తిగతంగా వక్రీకరించి దేవుని మాటను, వారి అపవిత్రమైన జీవన శైలిని గమనిస్తూ వింటూ జీవించేవారు.

## పరిసయ్యులు మరియు శాస్త్రుల వలె కాకుండా ఒకరినొకరు ప్రేమించుకొనుడి

ఆరవ ఆజ్ఞ గురించి చెబుతున్నప్పుడు దేవుడు వారి నుండి ఏమికోరుచున్నాడు అనే విషయం గురించి చెబుతూ అదే సమయంలో శాస్త్రులు మరియు పరిశయ్యుల యొక్క కపటమును బహిర్గతము చేసెను.

నరహత్య చేయవద్దు; నరహత్య చేయువాడు విమర్శకులోనగునని పూర్వికులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా. నేను మీతో చెప్పునదేమనగా తన సహోదరునిమీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును, తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును, ద్రోహి అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును (మత్తయి 5:21-22).

ఏదిచేస్తే ఒకవ్యక్తి నరకానికి వెళ్తాడు అన్న దానిగురించి ఆయన మొదట హెచ్చరించడం గమనించండి. పరిశుద్ధులు మాత్రమే పరలోకరాజ్యం స్వతంత్రించుకుందురు అన్నది ఆయన ప్రధమంగా ఎన్నుకున్న అంశం.

ఆరవ ఆజ్ఞ బోధించుచు శాస్త్రులు పరిసయ్యులు హత్యచేసినవారు న్యాయస్థానం ముందు నిలువబడుదురు అని హెచ్చరిస్తూవుండేవారు.

శాస్త్రులు పరిసయ్యులు గమనించని విషయమును తన శిష్యులు తెలుసుకోవాలని చెప్పుచుండెను. హత్య చేయుటకంటే, తక్కువ స్థాయిలో చేసిన పాపాలు కూడా దేవుని న్యాయస్థానంలో నిలబెడతాయని, వారు అనగా శాస్త్రులు పరిసయ్యులు గ్రహించి యుండలేదు, ఎందుకంటే నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమించుము అన్న రెండవ ఆజ్ఞ ఎంత ముఖ్యమైనదంటే మన సోదరునిపై కోపగించుకోగానే, ఆ ఆజ్ఞను మీరినట్లవుతుంది. ఆ కోపాన్ని మాటల రూపంలో నిర్భయంగా మాట్లాడినా దేవుని న్యాయస్థానములో మనము నిందితులమే. అంతకుమించి ఇంకా అతని పట్ల ద్వేషమును ప్రదర్శించిన యెడల నరకములోనికి త్రోసివేయబడటము ఖాయం.[39] ఇది చాలా జాగ్రత్తగా గమనించవలసిన విషయం.

దేవునితో మనకున్న సంబంధం మనసోదరులతో మనకున్న సంబంధం లాంటిది. మనము మన సోదరుని ద్వేషించినట్లయితే మనము నిత్యజీవము పొందలేము. యోహాను వ్రాస్తున్నాడు:

> తన **స**హోదరుని ద్వేషించువాడు నరహంతకుడు, ఏ నరహంతకుని యందును నిత్యజీవముండదని మీరెరుగుదురు (1యోహాను 3:15) ఎవడైనను "నేను దేవుని ప్రేమించుచున్నానని" చెప్పి తన సహోదరుని ద్వేషించినయెడల అతడు అబద్ధికుడగును, తాను చూచిన తన సహోదరుని ప్రేమింపని వాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు (1యోహాను 4:20)

ఒకరినొకరు యేసు ఆజ్ఞానుసారంగం ప్రేమించుకోవటం ఎంత ముఖ్యం, ఒకరి వలన ఒకరికి ఏదైన ఇబ్బంది కలిగినప్పుడు సమాధానంతో పరిష్కరించుకోవటం ఎంతో ముఖ్యం (మత్తయి 18:15-17).

యేసు అంటున్నాడు:

> కావున నీవు బలిపీఠమునొద్ద అర్పణము నర్పించుచుండగా నీ మీద నీ సహోదరునికి విరోధమేమైననుకలదని అక్కడ నీకు జ్ఞాపకము వచ్చినయెడల అక్కడ బలిపీఠము నెదుటనే నీ యర్పణము విడిచిపెట్టి, మొదట వెళ్లి నీ సహోదరునితో సమాధానపడుము, అటు తరువాత వచ్చి నీ యర్పణము నర్పింపుము. (మత్తయి 5:23-24).

మన సోదరునితో సరైన సంబంధం లేని పక్షాన దేవునితోకూడా మనకు సరైన సంబంధం లేనట్టే. పరిసయ్యులు తక్కువ ప్రాధాన్యత ఉన్న విషయాన్ని ఎక్కువగా చేయటం, ఎక్కువ ప్రాధాన్యత గల విషయాన్ని తక్కువచేయటం, అనగా యేసు చెప్పినట్లుగా "దోమలేకుండునట్లు వడియగట్టి ఒంటెను మ్రింగువారు" అన్నమాట (మత్తయి23:23-24).

---

[39] క్రీస్తునందు సహోదరి మరియు సహోదరులతో మనకున్న సంబంధానికి ఇది వర్తిస్తుంది. లేఖనములు ఏవిధంగా చెబుతున్నాయో (సామెతలు 1:7; 13:20 చూడుము) ఆ విధంగానే యేసుకూడా కొంతమంది మతనాయకులను అవివేకులని పిలిచారు (మత్తయి 23:17).

వారు దశమభాగం యొక్క ప్రాధాన్యత గురించి మరియు కానుకల సమర్పణ గురించి, పదే పదే చెప్పుచూ, ఒకరి నొకరు ప్రేమించుకొనవలెను అనెడి రెండవ ప్రధాన ఆజ్ఞ గురించి పట్టించుకోవటం లేదు. దేవుని యెడల ప్రేమచూపుటకు, కానుకలు సమర్పిస్తూ ఇంకొక ప్రక్క ముఖ్యమైన రెండవ ఆజ్ఞను మీరటం ఎంత వంచనతో కూడినది అని యేసు వారిని హెచ్చరించెను. దీని గురించే యేసు హెచ్చరిస్తూవచ్చెను.

దేవుని న్యాయస్థానంలో ఉన్న ఖచ్చితమైన వైఖరి గురించి యేసు ఈలాగు చెప్పెను:

నీ ప్రతి వాదితో నీవును త్రోవలో ఉండగానే త్వరగా వానితో సమాధానపడుము; లేనియెడల ఒకవేళ నీ ప్రతివాది నిన్ను న్యాయాధిపతికి అప్పగించును, న్యాయాధిపతి నిన్ను బంట్రౌతుకు అప్పగించును, అంతట నీవు చెరసాలలో వేయబడుదువు. కడపటి కాసు చెల్లించువరకు అక్కడ నుండి నీవు వెలుపలికి రానేరవని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (మత్తయి 5:25-26).

నీవు నీ సోదరులతో పేచీ పడకుండా దేవుని న్యాయస్థానములోనికి పోకుండా ఉండటం మంచిది. మన సోదరుడు గాని, సోదరిగాని మనయెడల కోపపడినయెడల మనము సమాధానపడుటకు నిరాకరించినయెడల "న్యాయస్థానం వెళ్ళేమార్గంలో" అనగా మన జీవిత ప్రయాణంలో ప్రయాణించి దేవుని యెదుట నిలబడినప్పుడు, మనము తప్పనిసరిగా మనస్థాపం పడవలసి వస్తుంది. మత్తయి 18:23-25లో యేసు క్షమించని దాసుని పోలియుండవద్దని స్పష్టంగా చెప్పియున్నాడు. ఆ దాసుడు తన అప్పు విషయంలో క్షమించబడిననూ, తనకు ఋణమున్నవానిని మాత్రం క్షమించలేదు. అందుకు ఆ దాసుడు "తను తీసుకున్నది అంతయు చెల్లించువరకు" బాధపరచువారి చేతికి అప్పగించబడెను (మత్తయి 18:34). ఇక్కడ యేసు దేవుడు కోరుకుంటున్నట్లుగా మన సహోదరులను ప్రేమించకపోవటం వలన కలిగెడి పర్యవసానము గురించి హెచ్చరిస్తున్నాడు.

## పరిసయ్యులు మరియు శాస్త్రులవలె వ్యభిచరించక పరిశుద్ధులుగా నుండుడి

ఏడవ ఆజ్ఞను పరిసయ్యులు శాస్త్రులు అక్షరం పొల్లుపోకుండా పాటిస్తున్నప్పటికీ, దానిలోని పరమార్థమును గమనించక పోవటమును యేసు ఉదాహరణముగా చెప్పటం మనం గమనిస్తాం. తన శిష్యులు వ్యభిచరించక పరిశుద్ధులుగా వుండవలెనని యేసు ఆశిస్తున్నాడు.

> వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట మీరు విన్నారుగదా, నేను మీతో చెప్పునదేమనగా ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును. నీ కుడికన్ను నిన్ను అభ్యంతర పరచినయెడల దాని పెరికి నీయొద్దనుండి పారవేయుము, నీ దేహ మంతయు నరకములో పడవేయబడకుండ నీ అవయవములలో నొకటి నశించుట నీకు ప్రయోజనకరముగదా. నీ కుడిచెయ్యి నిన్నభ్యంతర పరచినయెడల

దాని నరికి నీయొద్దనుండి పారవేయుము, నీ దేహమంతయు నరకములో పడకుండ నీ అవయవములలో ఒకటి నశించుట నీకు ప్రయోజనకరము గదా (మత్తయి 5:27-30)

***పరిశుద్ధులు మాత్రమే దేవుని రాజ్యమును స్వతంత్రించుకొందురు*** అని యేసు చెప్పిన ప్రాథమిక అంశం ***తిరిగి*** ఇక్కడ మనం చూస్తాం. ఆయన నరకం గురించి మరియు అందులోనికి వెళ్ళకుండా ఉండాలంటే ఏమిచేయాలన్న దాని గురించి ఆయన తిరిగి హెచ్చరిస్తున్నాడు.

పరిసయ్యులు శాస్త్రులు ఏడవ ఆజ్ఞను విస్మరించలేదన్నట్లు బాహ్యంగా ఆ ఆజ్ఞను శిరసావహిస్తున్నట్లు కనబడుచూ వారి భార్యల పట్ల నమ్మకంగా ఉంటారు. కాని ఇతర స్త్రీలను చూచినప్పుడు, వారితో సంసార జీవితమును ఊహించుకొనుచుందరు. వారు హృదయమందు వ్యభిచారులే, ఆ విధంగా ఏడవ ఆజ్ఞను మీరుతున్నారు. మన సంఘములో ఇలాంటి వారు ఎంతమంది లేరు?

జనులు వ్యభిచరించక పరిశుద్ధులుగా ఉండవలెనని దేవుడు కోరుతున్నాడు. నీ పొరుగువాని భార్యతో అక్రమసబంధం కలిగివుండటం తప్పు అయితే, నీ హృదయమందు ఆమెను గురించిన ఆ తలంపు రావటం కూడా తప్పే. మోషే ధర్మశాస్త్ర ప్రకారమే పాటించమని యేసు చెబుతున్నాడు అంతేకాని ఆయన కఠినమైన నిబంధనలు ఏవీ దానికి చేర్చలేదు. పదవ ఆజ్ఞ కామవాంఛను స్పష్టంగా ఖండిస్తున్నది: "నీ పొరుగువాని భార్యను ఆశించకూడదు" (నిర్గ 20:17).

యేసు ప్రసంగం వినుచున్న వారిలో ఏవరైనా దానిని ఒప్పుకొందురా? బహుశా వారు తమ తప్పును ఒప్పుకొనివుంటారు. యేసు ఉపదేశించిన వెంటనే వారు పశ్చాత్తాప పడివుంటారు. ఎంత కష్ట సాధ్యమైన మోహబుద్ధికలవారు తక్షణమే వారి కామాతురతను మానుకొనవలెను. ఎందుకంటే ఇటువంటి వారికి నరకం తప్పదు.

మోహబుద్ధి కలవారు తమ కన్నును పీకేసుకోమని చెయ్యిని నరికేసుకోమని యేసు ఆ ఉద్దేశ్యంతో చెప్పలేదు. ఒక కామాంధుడు తన కన్నుల్లో ఒకటి పెరికివేసుకున్నచో మరియొక కన్నుతో పాపంచేస్తాడు. ఏడవ ఆజ్ఞలో ఉన్న సారాంశమును ప్రాముఖ్యతను యేసు ఉపమానరీతిగా వక్కాణించి చెప్పాడు. ఎందుకనగా నిత్యజీవం పొందటం అనేది దీనిమీద ఆధారపడి ఉన్నది.

యేసు చెప్పిన విధంగా ఎవరైన తప్పటడుగు వేయుటకు కారణమైన వాటిని తక్షణమే విసర్జించమని తన శిష్యులకు శిష్యులను చేయు సేవకుడు హెచ్చరించాడు. మనం తప్పుచేయటానికి కేబుల్ టి.వి కారణమైతే దానిని తొలగించవలెను. ఒకవేళ అది మామూలు టి.వి అయితే దానిని కూడా తొలగించవలెను. అదే పత్రిక అయితే దాని చందాను రద్దు

చేయవలెను. ఒకవేళ ఇంటర్‌నెట్ అయివుంటే దానిని తొలగించవలెను. తెరచివుంచిన కిటికీ అయితే దానిని మూసివేయవలెను. వీటన్నిటిని విసర్జించటం నిత్యనరకం కంటే మేలుకదా! శిష్యులను చేయబోవు బోధకుడు తన సంఘమును, నిజముగా ప్రేమించుచున్నట్లయితే యేసువలె వారికి సత్యమును వివరించి హెచ్చరించును.

## వ్యభిచరించుటకు మరొక మార్గం

యేసుయొక్క తదుపరి ఉదాహరణము మనం ఇప్పుడే పరిశీలించిన దానికి, సంబంధించి యున్నది. అందుకే ఇది తర్వాత ప్రస్తావించడమైనది. మరో కొత్త అంశంలోకి వెళ్ళేబదులు దీనిగురించే విపులంగా వివరించదలచాను. ఆ అంశం "వ్యభిచారమును పోలిన మరో పాపం పరిసయ్యులు పాటిస్తున్నారు"

> తన భార్యను విడనాడువాడు ఆమెకు పరిత్యాగ పత్రిక యియ్యవలెనని చెప్పబడియున్నది గదా, నేను మీతో చెప్పునదేమనగా - వ్యభిచారకారణమునుబట్టి గాక, తన భార్యను విడనాడు ప్రతివాడును ఆమెను వ్యభిచారిణిగా చేయుచున్నాడు, విడనాడబడినదానిని పెండ్లాడువాడు వ్యభిచరించుచున్నాడు (మత్తయి 5:31-32).

శాస్త్రులు, పరిసయ్యులు వారి పాపపూరితమైన జీవితమునకు అనుకూలంగా దేవుని ఆజ్ఞను వక్రీకరించి అన్వయించుకున్నారు అనడానికి ఇదో ఉదాహరణము.

యేసు జీవించుచున్న కాలంలో, ఒక పరిసయ్యుని ఊహించుకుందాము. తన నివాసమునకు ఎదురింటిలో నున్న ఒక అందమైన స్త్రీని అతడు పొందాలని అతడు కోరుకుంటున్నాడు. ప్రతి దినము ఆమెను చూచినప్పుడు ఆమెతో సరసాలాడుచుండెను. ఆమె కూడా అతనిపట్ల ఆకర్శింపబడుచున్నది. అందువలన అతని కోరిక అధికమగుచున్నది. తన ఊహలలో ఆమెను నగ్నంగా ఊహించుకొని కలలు కంటుంటాడు. ఆమెను పొందాలని పరితపిస్తుంటాడు.

అయితే ఇక్కడో సమస్య ఉంది. అదేమిటంటే అతడు వివాహితుడు అతని మతానుసారంగా వ్యభిచారం నిషేధింపబడినది. ఏడవ ఆజ్ఞను అతిక్రమించటం అతనికి ఇష్టం లేదు (అయినా ఆమెను పొందాలన్న కాంక్ష ఉన్నప్పుడెల్లా ఆజ్ఞను అతిక్రమిస్తూనే ఉన్నాడు). అతను ఏమి చేయాలి?

దానికి ఒక పరిష్కారం ఉంది. అతడు తన భార్యకు విడాకులిచ్చినట్లయితే తాను కోరుకున్న స్త్రీని వివాహమాడవచ్చును! అయితే విడాకులు పొందటం చట్టబద్ధమా? ***ఔనని*** తోటి పరిసయ్యుడొకడు సలహా ఇచ్చాడు. దానికి ఒక లేఖనాధారం ఉంది! (ద్వితి 24:1)లో తన భార్యను పరిత్యజించినట్లయితే ఆమెకు విడాకుల పత్రము ఇవ్వటము గురించి ప్రస్తావించబడినదని సలహా ఇచ్చాడు. విడాకులన్నది కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులను బట్టి చట్టబద్ధం చేయబడినది! అయితే ఆ పరిస్థితులు ఏమిటి? ఈ క్రింది దేవుని వాక్యమును అతను శ్రద్ధగా చదివాడు:

ఒకడు స్త్రీని పరిగ్రహించి ఆమెను పెండ్లిచేసికొనిన తరువాత ఆమెయందు మానభంగసూచన ఏదో ఒకటి అతనికి కనబడినందున ఆమెమీద అతనికి ఇష్టము తప్పినయెడల, అతడు ఆమెకు పరిత్యాగ పత్రము వ్రాయించి ఆమె చేతికిచ్చి తన యింటినుండి ఆమెను పంపివేయవలెను (ద్వితీ 24:1).

ఆమెలో అతను అయోగ్యతను గుర్తించినప్పుడు ఆమెకు విడాకులు ఇవ్వగలడు. ఇలాంటి లోపాలను అతడు గమనించాడు కూడా. ఆమె ఎదురింటి స్త్రీలాగా అందగత్తె కూడా కాదు! (ఇదేమంత ప్రత్యేకమైన విషయం కాదు యేసు జీవిస్తున్న ఆరోజుల్లో 'రబ్బి హిల్లెల్' అను ఒక ప్రముఖ బోధకుని బోధల ప్రకారం ఒక పురుషునికి తన భార్యకంటే అందమైన స్త్రీ లభించినట్లయితే చట్టప్రకారం తన భార్యకు విడాకులివ్వవచ్చు. ఎందుకంటే ఆ స్త్రీకంటే తన భార్య అందవిహీనంగా కనబడుతున్నది కాబట్టి. రబ్బీ హిల్లెల్ గారు ఇంకా ఏం చెప్పారంటే తన భార్య కూరలలో ఎక్కువ ఉప్పు వేసినా, పరపురుషులతో మాట్లాడినా, కుమారుడిని కనలేకపోయిన ఆమెకు విడాకులు ఇచ్చివేయవచ్చునట).

ఈ విధంగా మన పరిసయ్యుడు తన భార్యకు చట్టబద్ధంగా పరిత్యాగ పత్రం ఇచ్చేసిన వెంటనే తన ఊహా సుందరిని వివాహమాడినాడు. అయితే ఈ వ్యవహారమంతటిలో అతనికి లేశమైన బాద లేదు. అతడు దేవుని ఆజ్ఞను అతిక్రమించలేదు కదా!

## మరొక కోణం నుండి చూడటం

దేవుడు మరొక కోణం నుండి చూస్తాడు. ద్వితీ 24:1-4లో చూసినపుడు అందులో ప్రస్తావించబడిన "అసభ్యత"ను గూర్చి ఆయన స్పష్టంగా చెప్పివుండలేదు. వాటి కారణంగా విడాకులివ్వటం సమంజసం అని కూడా చెప్పలేం. వాస్తవంగా ఆ లేఖన భాగంలో ఎప్పుడు విడాకులివ్వవచ్చు, ఎప్పుడు విడాకులు ఇవ్వకూడదని కూడా తెలపబడలేదు. రెండుసార్లు విడాకులు ఇవ్వబడిన లేదా ఒకసారి విడాకులు ఇవ్వబడిన స్త్రీ తన మొదటి భర్తను వివాహమాడటం గురించి విధించిన నిషేదం గమనిస్తాం. దేవుని దృష్టిలో అయోగ్యత అన్న మాటకు, విడాకులు ఇవ్వవచ్చు అన్న విషయంపై దేవుని ఆలోచన ఈ వాక్యంలో గమనిస్తాము.

ఏది ఏమైనప్పటికి మనము ఇంతకుముందు ఊహించుకొన్న పరిసయ్యుడు దేవుని దృష్టిలో ఆ వ్యక్తి వ్యభిచారియే. అతడు ఏడవ ఆజ్ఞను ఉల్లంఘించియున్నాడు. అతడు సామాన్య వ్యభిచారికంటే కూడా పాపాత్ముడు. "రెండు వ్యభిచార నేరములు" అతని పై మోపబడ్డాయి. ఏవిధంగా? మొదటిది, స్వయంగా వ్యభిచరించాడు. యేసు చెబుతున్నాడు, "వ్యభిచారము నిమిత్తమే తప్ప తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లిచేసికొనువాడు వ్యభిచారము చేయుచున్నాడనియు విడనాడబడినదానిని పెండ్లిచేసికొనువాడు వ్యభిచారము చేయుచున్నాడనియు మీతో చెప్పుచున్నానని వారితో ననెను (మత్తయి 19:9).

ఇప్పుడు తాను విడాకులిచ్చిన భార్య వేరొక భర్తను తన జీవనమునకై వెతుక్కోనక తప్పదు. అప్పుడు దేవుని దృష్టిలో ఆ పరిసయ్యుడు తన భార్యను వేరొకనితో వ్యభిచరించుటకు

బలవంతము పెట్టినట్లవుతుంది. అప్పుడు ఆమె "వ్యభిచారమునకు" అతడే బాధ్యుడవుతాడు.[40] యేసు అంటాడు, "వ్యభిచారకారణమునుబట్టి గాక, తన భార్యను విడనాడు ప్రతివాడును ఆమెను వ్యభిచారిణిగా **చేయుచున్నాడు**" (మత్తయి 5:32).

యేసు ఉద్దేశ్యం ప్రకారం మనం ఊహించుకున్న పరిసయ్యుడు "మూడు సార్లు వ్యభిచరించినట్లు" గా చెప్పవచ్చు. యేసు చెప్పిన ప్రకారం "విడనాడబడిన దానిని పెండ్లాడువాడు వ్యభిచరించుచున్నాడు"(మత్తయి 5:32), అనగా దాని అర్థం దేవుని దృష్టిలో తాను విడాకులు ఇచ్చిన స్త్రీని వివాహమాడిన ఆమె క్రొత్త భర్త యొక్క "వ్యభిచారానికి" కూడా ఈ పరిసయ్యుడే బాధ్యుడు అవుతాడు. [41]

ఈ విడాకుల అంశం యేసు జీవించియున్న కాలంలో చాలా ఆసక్తికరమైన చర్చనీయాంశముగా నుండెను. పరిసయ్యులు ఈ విషయం గురించి యేసును ప్రశ్నించటం మనం గమనిస్తాం, "ఏ హేతువుచేతనైనను పురుషుడు తన భార్యను విడనాడుట న్యాయమా? అని అడిగిరి (మత్తయి 19:3). ఈ ప్రశ్న వారి అంతరంగాన్ని వెలికి చూపుతోంది. వారిలో కొంతమంది మాత్రం విడాకులు చట్టబద్ధమేనని అనుకుంటూవుంటారు.

బోధకులు లేఖనభాగములలో ఉన్న ఈ విడాకుల విషయాన్ని సరిగా విడమర్చి చెప్పక వక్రీకరించి దేవుని బిడ్డలపై మోయలేని భారముగల సంకెళ్ళను వేస్తున్నారు, ఎంత సిగ్గుచేటు! మారుమనస్సు పొందకముందు విడాకులు ఇచ్చిన క్రైస్తవ విశ్వాసి క్రీసును ప్రేమించే మరొక విశ్వాసిని వివాహమాడుటను గూర్చి యేసు మాట్లాడుటలేదు. అది వ్యభిచారానికి సమానం కాదు. ఒకవేళ అదే యేసు ఉద్దేశ్యం అయితే, మనమందరం సువార్తను మార్చవలసిందే ఎందుకంటే పాపానికి క్షమాపణ ఇక ఎంతోకాలం ఉండదు కనుక. ఇక ఇప్పటినుండి మనం ఈ విధంగా బోధించాలి, "యేసు నీకొరకు చనిపోయాడు, నీవు పశ్చాత్తాపము చెంది ఆయనను విశ్వసించితే, నీ పాపములన్నియు క్షమించబడుతాయి. నీవు విడాకులు తీసుకొనివుంటే, నీవు తిరిగి పెళ్ళిచేసుకొనకుండా జాగ్రత్తపడు లేదా పెళ్లి చేసుకున్నచో నీవు వ్యభిచరించినవాడవవుతావు, వ్యభిచారులు నరకమునకు వెళతారని బైబిలు స్పష్టంగా చెబుతోంది. అంతేకాక నీవు ఒకవేళ విడాకులు తీసుకొని తిరిగి పెళ్ళిచేసుకొని ఉంటే, యేసునొద్దకు రాకముందు నీవు ఇంకొక పాపం చేయవలసి ఉంటుంది, అదేదనగా నీ ప్రస్తుత జీవితభాగస్వామికి విడాకులు ఇవ్వాలి. లేనిచో నీవు ఆ వ్యభిచారములోనే కొనసాగుతూవుంటావు, వ్యభిచారులు

---

[40] విడాకులు పుచ్చుకున్న స్త్రీ మరల వివాహం చేసుకున్నప్పుడు దేవుని దృష్టిలో ఆమె వ్యభిచారిణిగా పరిగణించబడదు. ఆమె భర్తచేసిన పాపమునకు ఆమె బాధితురాలు. ఆమె మరల పెండ్లిచేసుకోకపోతే యేసు మాటలకు అర్థమే లేదు. లేకపోతే ఏ పిరిస్థితిలోకూడా ఆమె వ్యభిచారిణిగా అనిపించుకోదు.

[41] ఆమెను వివాహమాడిన ఆ నూతన భర్తకు దేవుని దృష్టిలో పాపమంటదు. ఎందుకంటే ఒక దీనమైన పరిస్థితిలో నున్న స్త్రీని ఆదరించి పోషిస్తున్నాడు కనుక. అతను మంచిపనే చేయుచున్నాడు. అలాకాక, ఆ స్త్రీని తన భర్తకు విడాకులిమ్మని ప్రోత్సహించి ఆ తరువాత ఆ స్త్రీని వివాహమాడిన అతను వ్యభిచారిగా, మరియు పాపాత్ముడిగా యేసు చెప్పిన మాటనుబట్టి మనకు అర్థమవుతుంది.

రక్షింపబడరు." [42] ఇది సువార్త అని అనగలమా? [43]

## శాస్త్రులు మరియు పరిసయ్యులవలె కాక యదార్థంగా వుండాలి

శాస్త్రులు పరిసయ్యుల యొక్క అవినీతి మరియు లేఖనములను వక్రీకరించటం గూర్చి యేసు చెప్పిన మూడవ ఉపమానం సత్యమే చెప్పవలెను అనెడి దేవుని ఆజ్ఞకు సంబంధించినది. ఈ శాస్త్రులు మరియు పరిసయ్యులు అసత్య మాడు రీతిని చాలా తెలివిగా పెంపొందించియున్నారు. (మత్తయి 23:16-22)లో గనుక మనం గమనిస్తే వారు దేవుని నిబంధనలు పాటించకున్నను, దేవాళయముపై, పరలోకముపై మరియు బలిపీఠముపై ప్రమాణం చేసిన సరిపోవునని చెప్పుకొనుచూ చెలామణి అవుతుండేవారు. దేవాలయమునందు ఉన్న ***బంగారము***పైనగాని, బలిపీఠముపైయున్న ***అర్పణము***పైగాని, పరలోకమున ఉన్న ***దేవుని***పైగాని ప్రమాణము చేసినయెడల, వారు చేసిన ప్రమాణమునకు బద్ధులైవుండెడివారు. ఇలా చేయునది చిన్నబిడ్డ మనస్తత్వం కలిగిన ఒక పెద్దమనిషి, అతను తన చేతులు వెనక్కుపెట్టుకొనియున్నంత వరకు సత్యమాడుటలో మినహాయింపు ఉంటుంది. యేసు తన శిష్యులు సత్యం చెప్పవలెనని కోరుకుంటున్నాడు.

> నీవు అప్రమాణము చేయక నీ ప్రమాణములను ప్రభువుకు చెల్లింపవలెనని పూర్వీకులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా, నేను మీతో చెప్పునదేమనగా - ఎంతమాత్రము ఒట్టుపెట్టుకొనవద్దు, ఆకాశము తోడన వద్దు, అది దేవుని సింహాసనము, భూమి తోడన వద్దు, అది ఆయన పాదపీఠము, యెరూషలేముతోడన వద్దు; అది మహారాజు పట్టణము. నీ తల తోడని ఒట్టుపెట్టుకొనవద్దు, నీవు ఒక వెంట్రుకనైనను తెలుపుగా గాని నలుపుగా గాని చేయలేవు. మీ మాట అవునంటే అవును, కాదంటే కాదు అని యుండవలెను; వీటికి మించునది దుష్టునినుండి పుట్టునది (మత్తయి 5:33-37).

ఈ ప్రమాణముల గురించి దేవుని ఆజ్ఞలలో ఏవి చెప్పబడియుండ లేదు. తన ప్రజలు ఎల్లప్పుడు సత్యమునే పలకాలన్నది దేవుని ఉద్దేశ్యం. సత్యమార్గమున నడవాలని, తప్ప ప్రమాణాలు చేయమని కాదు.

ప్రమాణాలు చేయటం తప్పేమీకాదు, ఎందుకంటే ప్రమాణం అనునది ప్రతిజ్ఞకన్నా లేదా వాగ్దానముకన్నా ఎక్కువేమీకాదు. వాస్తవంగా దేవునికి లోబడివుంటామని ప్రమాణం చేయుట మంచిది. యేసును వెంబడించుటకు రక్షణ అనునది ఒక ప్రమాణముతో ప్రారంభమైంది. కాని ఇతరులను నమ్మించటానికి గాను ప్రమాణాలు చేయటం పొరపాటు. ***ఇది తాము సాధారణంగా అసత్యము పలుకుతాము అని బహిరంగముగా ఒప్పుకోవటం వంటిది***. నిత్యమూ సత్యం

[42] ఇంకొక సందర్భములో రక్షణ పొందిన స్త్రీ రక్షణ పొందని తన భర్తకు విడాకులిచ్చి రక్షణ పొందిన మరొక పురుషుని వివాహమాడినాకూడా పాపాత్మురాలిగా పరిగణించబడదు

[43] తరువాత అధ్యాయంలో విడాకులు మరియు పునర్వివాహం గురించి ఇంకా క్షుణ్ణంగా వివరిస్తాను.

పలికే వారికి ప్రమాణాలు చేయవలసిన అవసరం ఉండదు. కాని ఈనాడు సంఘాలనిండా అసత్యం చెప్పేవారు అధికంగా నున్నారు. పరిచారకులలో కూడా చాలా మంది అసత్యం చెప్పేవారు మోసపూరితమై ప్రవర్తన గలవారు ఎందరో ఉన్నారు.

శిష్యులను చేయు దైవసేవకుడు సత్యవంతులుగా ఇతరులకు మాదిరికరంగా ఉంటూ తన శిష్యులకు ఎల్లప్పుడూ సత్యమే చెబుతుండవలెనని బోధించాలి. అబద్ధికులు మండుచున్న అగ్నిగంధకములో పడవేయబడుదురని యోహాను హెచ్చరించిన సంగతి అతనికి తెలుసు (ప్రకటన 21:8 చూడుము).

## శాస్త్రులు, పరిసయ్యుల వలె ప్రతీకారము తీసుకొనకుము

యేసుకు ఇష్టంలేని విషయాల్లో తర్వాత అంశం ఏమిటంటే పరిసయ్యులు తప్పుగా మార్చిన పాతనిబంధనలోని అందరికి సుపరిచితమైన వచనం. మనము ఈ లేఖనభాగం గురించి బైబిలుపరమైన వివరణ అనెడి ఏడవ అధ్యాయంలో ఇదివరకే పరిశీలించాం.

కంటికి కన్ను, పంటికి పల్లు అని చెప్పబడిన మాట మీరు విన్నారుగదా. నేను మీతో చెప్పునదేమనగా దుష్టుని ఎదిరింపక, నిన్ను కుడిచెంపమీద కొట్టువాని వైపునకు ఎడమచెంపకూడ త్రిప్పుము. ఎవడైన నీమీద వ్యాజ్యెము వేసి నీ అంగీ తీసికొనగోరిన యెడల వానికి నీ పైవస్త్రముకూడ ఇచ్చివేయుము. ఒకడు ఒక మైలు దూరము రమ్మని నిన్ను బలవంతము చేసినయెడల, వానితో కూడ రెండు మైళ్ళు వెళ్లుము. నిన్ను అడుగువానికిమ్ము, నిన్ను అప్పు అడుగ గోరువానినుండి నీ ముఖము త్రిప్పుకొనవద్దు (మత్తయి 5:38-42)

మోషే ధర్మశాస్త్రంలో ఎవరైనా ఇంకొకరిని గాయపరచిన యెడల అతనిని శిక్షించేటప్పుడు ఆ శిక్ష గాయపరచిన వానియెడల తాను చేసిన హానికి సమానంగా వుండాలని వ్రాయబడినది. ఒకడు మరొకని పన్ను ఊడగొట్టినయెడల ఆ సందర్భంలో సరైన నిష్పక్షపాతమైన న్యాయం కనబరచాలంటే అతని పన్ను కూడా పెరికివేయవలెను. న్యాయస్థానంలో నేరములకు తగిన తీర్పు ఇవ్వబడును అన్న నమ్మకం కలిగించటం కోసం ఈ ఆజ్ఞ ఇవ్వబడింది. సమాజంలో జరిగే ఘోరమైన నేరాలను అరికట్టే ఉద్దేశ్యంతో న్యాయస్థానం, న్యాయాధిపతులను దేవుడు ఏర్పాటు చేశాడు. న్యాయం జరగటానికి, ప్రతీకారం అరికట్టడానికి, న్యాయపరమైన తీర్పు ఇచ్చేవిధంగా న్యాయాధిపతులను దేవుడు ఆదేశించెను. వారు "కంటికి కన్ను, పంటికి పన్ను" అన్నట్లుగా తీర్పుచెప్పాలి. కాని న్యాయస్థానంలో తీర్పునకు సంబంధించిన లేఖనభాగంలో మాత్రమే ఆ మాట మరియు ఆదేశం చూసాము.

ఈ ఆజ్ఞను మరల పరిసయ్యులు శాస్త్రులు వక్రీకరించి వ్యక్తిగతమైన అసూయద్వేషాలకు ప్రతీకారంగా ఈ ఆజ్ఞను ఉపయోగించుకొనుచుండిరి. అసలు సహనం లేకుండా ప్రతి చిన్న దానికి ప్రతీకారం తీసుకోవటం వారికి పరిపాటైపోయింది.

దేవుడు ప్రజలనుంచి ఎంతో ఆశించాడు. ఆయన ప్రతీకారమును నిశేధిస్తున్నాడు (ద్వితీ 32:35చూడుము). దేవుని ప్రజలు తమ శత్రువు పట్ల దయచూపాలని పాతనిబంధన బోధిస్తోంది (నిర్గ23:4-5; సామె 25:21-22 చూడుము). ఒకచెంప దెబ్బ తిన్నప్పుడు వేరొక

చెంప చూపమని యేసు తన శిష్యులకు బోధించుతూ ఈ సత్యాన్ని బలపరచెను. మనయెడల హాని తలపెట్టినవారిని దయతో మన్నించాలని చెడు చేయువారికి బదులుగా మంచిచేయాలని దేవుడు కోరుకుంటున్నాడు.

మన మీద కక్ష తీర్చుకోవటానికి మన జీవితాలను నాశనం చేయటానికి ప్రజలు వచ్చినప్పుడు వారిని మనం అనుమతించవలెనని యేసుకోరుకుంటున్నాడా? ఒక అవిశ్వాసి మనపట్ల చట్టవిరుద్ధంగా ప్రవర్తించినప్పుడు, న్యాయంకోసం అతనిని న్యాయస్థానానికి తీసుకెళ్ళటం తప్పా? లేదు. యేసు పెద్ద పెద్ద నేరాల నిమిత్తం న్యాయంకోసం న్యాయస్థానాలకు వెళ్ళటం గురించి మాట్లాడుటలేదు, కాని చిన్నచిన్న విషయాలకు వ్యక్తిగతపగను పెంచుకోవటం గురించి చెబుతున్నాడు. మన వెన్నుపోటు పొడిచిన వారికి మనగొంతు నులిమే అవకాశం ఇవ్వకూడదని యేసు యొక్క ఉద్దేశ్యం. ఒకరు మన కారును ఆశిస్తున్నచో వారికి మన ఇల్లును ఇవ్వమని చెప్పుటలేదు. మన నిత్య దినచర్యలో ప్రతిచిన్న విషయానికి మరియు స్వార్థపరులు మనపై తెచ్చే ఒత్తిడికి ఓర్పుకలిగివుండాలని ఆయన ఉద్దేశ్యం. స్వార్థపరులు ఊహించలేనంత దయను వారిపై చూపాలని ఆయన ఆదేశం. పరిసయ్యులు శాస్త్రులు ఆ స్థాయికి ఎప్పుడూ చేరుకోలేదు.

అనేకమంది క్రైస్తవులు చిన్న చిన్న విషయాలకు ఎందుకు బాధపడుతుంటారు? చెంప మీదకొట్టే విషయంకంటే పదిరెట్లు చిన్నదైన అల్పవిషయాలకు కూడా ఉద్రేకపడుతుంటారు. వీరు నిజంగా రక్షణ పొందియున్నారా? శిష్యులను తీర్చిదిద్దే క్రమంలో గురువు వేరొక చెంప చూపి తన శిష్యులకు మార్గదర్శకంగా నుండవలెను.

## పరిసయ్యులు శాస్త్రులు చేసినట్లుగా నీ శత్రువులను ద్వేషించకు

చివరిగా యేసు మరొక దేవుని ఆజ్ఞను సూచిస్తున్నాడు, కాని పరిసయ్యులు శాస్త్రులు ఈ ఆజ్ఞను తమ హృదయానుసారంగా మార్చుకున్నారు.

> నీ పొరుగువాని ప్రేమించి, నీ శత్రువును ద్వేషించుమని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా, నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి. ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతులమీదను, అనీతిమంతుల మీదను వర్షము కురిపించుచున్నాడు. మీరు మిమ్మును ప్రేమించువారినే ప్రేమించినయెడల మీకేమి ఫలము కలుగును? సుంకరులును ఆలాగు చేయుచున్నారు గదా. మీ సహోదరులకు మాత్రము వందనము చేసినయెడల మీరు ఎక్కువ చేయుచున్నదేమి? అన్యజనులును ఆలాగు చేయుచున్నారు గదా. మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు (మత్తయి 5:43-48).

పాతనిబంధనయందు, దేవుడు అంటాడు, ''నిన్నువలె నీ పొరుగువానిని

ప్రేమించవలెను'' (లేవీ 19:18), కాని ఆ ఆజ్ఞను పరిసయ్యులు శాస్త్రులు తమకు అనుకూలంగా పొరుగువారు అన్నదానికి కొత్తనిర్వచనం ఇచ్చారు, వారి దృష్టిలో పొరుగువారు అంటే వారిని ప్రేమించువారే. తక్కిన వారందరూ వారి శత్రువులే. మన పొరుగువారిని ప్రేమించాలని దేవుడు చెప్పాడు కాబట్టి, శత్రువులను ద్వేషించడం కూడా సబబే అని సమర్థించుకొనేవారు. యేసుప్రభువు చెప్పిన దాని ప్రకారం దేవుని ఉద్దేశ్యం అదికాదు.

మంచి సమరయుడి కథలో యేసు ప్రభువు మనకు **ప్రతి** వ్యక్తిని మన పొరుగువానిగా భావించమని చెప్పాడు.[44] మన శత్రువులతో సహా ***ప్రతిఒక్కరినీ*** ప్రేమించాలని దేవుడు కోరుతున్నాడు. అది తన బిడ్డలపట్ల దేవుడు పెట్టిన నియమం. ఆ నియమమునే ఆయన కూడా కలిగియున్నాడు. పంటకు కావలసిన ఎండావాన ఆయన మంచివారికి మరియు చెడ్డవారికి సమానంగా ఇస్తున్నాడు. ఆ విధానాన్ని మనం అవలంభించాలి. అపాత్రులైన వారికి కూడా దయను చూపాలి. అలాగ చేసినప్పుడే మనం, ''పరలోకపు తండ్రి పిల్లలముగా'' గుర్తింపబడుతాము (మత్తయి 5:45). నిజమైన పునర్జన్మ పొందినవారు వారితండ్రిని పోలి వ్యవహరింతురు.

దేవుడు ఆశించినట్లు మన శత్రువుల పట్ల మనము చూపే ప్రేమ ఉద్రేకమైనదిగా లేక వారి చెడుగుణమును సమర్థించినట్లుగా కాక వారిని దయతో చూడమని అర్థం. మనలను వ్యతిరేకించువారి పట్ల ఆత్మీయత చూపమని కాదు, మన శత్రువులను తృప్తిపరచుటకు వారిని పొగడమని కాదు. కాని వారియెడల దయచూపించాలని, కనీసం వారిని పలకరించటమో లేక వారికొరకు ప్రార్థించటమో చేయాలన్నది దేవుని ఉద్దేశ్యం.

యేసు తిరిగి తన ప్రాథమిక అంశమును నొక్కిచెప్పటం గమనించండి - కేవలం పరిశుద్ధులు మాత్రమే దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకొందురు. ఈ సంధర్భంలో ఆయన తన శిష్యులకు బోధిస్తూ మిమ్మల్ని ప్రేమించు వారినే మీరు ప్రేమించినట్లయితే అన్యులు మరియు సుంకరులకంటే ఎక్కువ కాదు, రెండురకాల ప్రజలు నరకానికి వెళతారు అని ప్రతి యూదుడు నమ్మేతాడు. దీనిని మరొక విధంగా చెప్పవచ్చు, తమను ప్రేమించు వారినే ప్రేమించు వారు నరకానికి వెళతారు.

## పరిసయ్యులు, శాస్త్రులవలె కాక సరైన ఉద్దేశ్యముతో మంచి చేయుడి

యేసు తన అనుచరులు పవిత్రులై ఉండాలని కోరుకొనటమే కాక, సరియైన కారణము కొరకు పవిత్రులై యుండవలెనని ఆశిస్తున్నాడు. దేవుని పట్ల మన వినయవిధేయతలు తప్పుడు ఉద్దేశ్యముతో కూడి ఉన్నట్లయితే దేవుని ఆజ్ఞలను సక్రమముగా పాటిస్తున్నప్పటికీ ఆయన ఆగ్రహానికి గురి అవుతాము. శాస్త్రులు పరిసయ్యులు ఇతరుల మెప్పు కొరకు

[44] ఒక ధర్మశాస్త్రోపదేశకుడు, తనను తాను నీతి పరుడుగా ఎంచదలచి, యేసును ఇలా ప్రశ్నించాడు, ''నా పొరుగువాడు ఎవరు?'' అతని దగ్గర సరైన సమాధానం ఉందని అతనికి ముందే తెలుసు. యేసు అతనికి సమరయుని కథ ద్వార సమాధానం ఇచ్చాడు. ఈ జాతివారిని యూదులు అసహ్యించుకుందురు, ఇతను బాధింపబడిన యూదునికి ఒక మంచి పొరుగువానిగా తనను తాను నిరూపించుకొనెను (లూకా 10:25-37).

సత్కార్యములు చేసేవారు కనుక యేసు వారిని అంగీకరించలేదు. తన శిష్యులు వారివలె ఉండకూడదని ఆయన కోరిక.

> మనుష్యులకు కనబడవలెనని వారియెదుట మీ నీతికార్యము చేయకుండ జాగ్రత్తపడుడి; లేనియెడల పరలోకమందున్న మీ తండ్రి యొద్ద మీరు ఫలము పొందరు. కావున నీవు ధర్మము చేయునప్పుడు, మనుష్యులవలన ఘనత నొందవలెనని, వేషధారులు సమాజమందిరములలోను వీధులలోను చేయులాగున నీ ముందర బూర ఊదింపవద్దు, వారు తమ ఫలము పొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. నీవైతే ధర్మము చేయునప్పుడు, నీ ధర్మము రహస్యముగానుండు నిమిత్తము నీ కుడిచెయ్యి చేయునది నీ యెడమచేతికి తెలియకయుండవలెను. అట్లయితే రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును (మత్తయి 6:1-4).

తన అనుచరులు పేదలకు దానమివ్వ వలెనని యేసుకోరియున్నాడు. ధర్మశాస్త్రముకూడా ఆ విధంగా పేర్కొంటున్నది (నిర్గ 23:11, లేవీ19:10; 23:22; 25:35; ద్వితీ 15:7-11), కాని శాస్త్రులు, పరిసయ్యులు ఆర్భాటముతో దానధర్మాలు చేయుచుండేవారు. అయితే ఎంతమంది క్రైస్తవులు పేదలకు దానం చేస్తున్నారు? అసలు దానం ఎందుకు చేయవలెనను విషయము గురించే వారు ఆలోచించుట లేదు. శాస్త్రులు, పరిసయ్యులు దాన ధర్మాలు చేయడానికి స్వార్థం కారణమైతే ఈనాటి క్రైస్తవులు పేదల దుస్థితిని విస్మరించడానికి కారణమేమిటి? ఆనాటి శాస్త్రులు, పరిసయ్యులు అవలంభించిన నీతికంటే ఈనాటి క్రైస్తవులు అవలంభించుచున్న నీతి గొప్పదా?

1 కొరింథీ 3:10-15లో, పౌలు చెప్పినట్లుగా మనము తప్పుడు ఉద్దేశ్యాల నిమిత్తం మంచి పనులు చేయవచ్చు. మన ఉద్దేశ్యాలు స్వచ్ఛమైనవి కానియెడల మనం చేసిన మంచి పనులు నిరుపయోగం అవుతాయి. దురుద్దేశముతో కూడా సువార్తను బోధించవచ్చు అని పౌలు వ్రాసాడు (ఫిలిప్పీ 1:15-17). యేసు చెప్పినవిధంగా మనము దానమిచ్చునది స్వచ్ఛమయిన ఉద్దేశ్యముతో కూడిఉన్నదని నిర్ధారించుకొనవలెనంటే, వీలయినంత రహస్యముగా ఉండవలెను. కుడిచేతితో చేయు దానము ఎడమచేతికి తెలియనంత రహస్యముగా ఉండవలెను. శిష్యులను చేయు సేవకుడు తన శిష్యులను దానము చేయుమని ప్రోత్సహించును మరియు తను బోధించిన విధానాన్నే స్వయముగా ఆచరించును.

## సరైన కారణమునకై ఉపవాసము మరియు ప్రార్థన

యేసు తన విశ్వాసులు ఉపవాసముందురని ప్రార్థన చేయుదురని అవి పరలోకమున ఉన్న తండ్రి మెప్పుకొరకు చేయుదురని తమ తోటివారి మెప్పుకొరకు కాదని ఆయన ఉద్దేశ్యము. అలా చేయనిచో నరకమునకు వెళ్ళే పరిసయ్యులు మరియు శాస్త్రుల కంటే భిన్నంగా ఉండరు, ఇతరుల మెప్పుకొరకు ఉపవాసముండి ప్రార్థన చేయుచున్న పరిసయ్యులు, శాస్త్రులవలె కాకుండా

ఉండమని యేసు వారిని గద్దించెను. అది తాత్కాలికమైన ఘనత.

> మరియు మీరు ప్రార్థనచేయునప్పుడు వేషధారుల వలె ఉండవద్దు; మనుష్యులకు కనబడవలెనని సమాజమందిరములలోను వీధుల మూలలలోను నిలిచి ప్రార్థన చేయుట వారికిష్టము, వారు తమ ఫలము పొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. నీవు ప్రార్థన చేయునప్పుడు, నీ గదిలోనికి వెళ్లి తలుపువేసి, రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్థనచేయుము, అప్పుడు రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతి ఫలమిచ్చును.
>
> మీరు ఉపవాసము చేయునప్పుడు వేషధారులవలె దు:ఖముఖులై యుండకుడి, తాము ఉపవాసము చేయుచున్నట్టు మనుష్యులకు కనబడవలెనని వారు తమ ముఖములను వికారము చేసికొందురు, వారు తమ ఫలము పొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. ఉపవాసము చేయుచున్నట్టు మనుష్యులకు కనబడవలెనని కాక, రహస్యమందున్న నీ తండ్రికే కనబడవలెనని,నీవు ఉపవాసము చేయునప్పుడు నీ తల అంటుకొని, నీ ముఖము కడుగుకొనుము. అప్పుడు రహస్యమందు చూచుచున్న నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును (మత్తయి 6:5-6, 16-18).

ఎంతమంది క్రైస్తవులు ప్రార్థనా జీవితము మరియు ఉపవాసము లేకుండా జీవిస్తున్నారు?[45] ఈవిషయములో వారి నీతి రెండిటినీ పాటిస్తున్న(చెడు ఉద్దేశ్యాల కోసం అయినప్పటికీ) పరిసయ్యులు మరియు శాస్త్రుల నీతితో ఏవిధంగా పోల్చబడుతున్నది?

## ప్రార్థన మరియు క్షమాపణ గురించిన మరికొంత సమాచారం

యేసు ప్రార్థన గురించి మాట్లాడుతున్నప్పుడు, ఆయన తన శిష్యులకు ఏవిధంగా ప్రార్థించాలి అన్నదాని గురించి కొన్ని నిర్దిష్టమైన సూచనలు ఇచ్చారు. మనం ప్రార్థించేటప్పుడు తండ్రియైన దేవునికి అవమానం కలిగించేలాగున ప్రార్థించకూడదని చెప్పారు. ఉదాహరణకు మనం ప్రార్థించకముందే మన అవసరాలు అక్కరలు దేవునికి తెలుసు గనుక (ఆయనకు సమస్తము తెలుసు), మనం ప్రార్థించునప్పుడు పదే పదే అర్థంలేని ప్రార్థన వల్లించడంలో ఉపయోగం ఉండదని యేసు చెప్పెను:

> మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు అన్యజనులవలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు; విస్తరించి మాటలాడుట వలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు; మీరు వారివలె ఉండకుడి. మీరు మీ తండ్రిని అడుగక మునుపే మీకు అక్కరగా నున్నవేవో ఆయనకు తెలియును (మత్తయి 6:7-8).

---

[45] ఈ పుస్తకంలో వేరొకచోట ఉపవాసము అనే అంశం మీద పూర్తి అధ్యాయం నేను వ్రాసి ఇందులో చేర్చి యున్నాను.

దేవుని గురించి మనకు ఎంత తెలుసన్నది మన ప్రార్థనలు వెల్లడిచేస్తాయి. ఆయనను ఎరిగినవారు ప్రభు ప్రార్థన చివరిలో ఆయన గురించి వెల్లడిచేయబడినట్లుగా ఆయన చిత్తము జరుగును గాక అనియు ఆయనకు మహిమ కలుగును గాక అనియు ప్రార్థింతురు. పవిత్రులుగా ఉండుటయు ఆయనకు సంతోషం కలుగులాగున నడుచుకొనుటయే వీరి ముఖ్య ఉద్దేశ్యం. ప్రభు ప్రార్థన అని పిలవబడుతున్న యేసు మనకు నేర్పిన మాదిరికరమైన ప్రార్థనలో ఇది వెల్లడిచేయబడుతుంది. ఆ తరువాత యేసు తన శిష్యులకు ఇచ్చిన సూచనలలో ఇది చేర్చబడింది. ఇది యేసు మనయందు ఆశించే భక్తి మరియు మనము ఆయనకిచ్చే ప్రాధ్యాన్యతలను తెలియజేస్తుంది.[46]

> మీరీలాగు ప్రార్థనచేయుడి, పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడుగాక; నీ రాజ్యము వచ్చుగాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక, మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము (మత్తయి 6:9-11).

దేవుని నామము మహిమ పర్చబడుట, గౌరవింప బడుట, పవిత్రమైనదిగా భావించబడుట అనునది క్రీస్తు శిష్యులయొక్క ముఖ్యమైన బాధ్యత.

దేవుని నామము పరిశుద్ధపరచబడు గాక అని ప్రార్థించే వారు పవిత్రులై యుండవలెను, అప్పుడే దేవుని నామమును పవిత్రపరచగలరు. అలా పవిత్రులుగా వుండకుండా ప్రార్థించినచో అది వేషధారణ అవుతుంది. ఆవిధంగా ఈ ప్రార్థన ఇతరులు కూడా మనకు లాగా దేవునికి సమర్పించుకోవాలన్న మన కోరికను తెలియజేస్తుంది.

ఈ మాదిరికరమైన ప్రార్థనలో రెండవ అభ్యర్థన కూడా అటువంటిదే: ''నీ రాజ్యము వచ్చునుగాక'' ఇది ఒక రాజుగురించి మరియు రాజ్యము గురించి తెలియజేస్తుంది. ఒక క్రైస్తవ శిష్యుడు తన రాజును చూడాలని, ఆయన తన జీవితమును మరియు ఈ సమస్త భూమిని పాలించవలెనని ఆశిస్తుంటాడు. అప్పుడు ప్రతిఒక్కరూ వినయవిధేయతలతో తమ రాజైన యేసు ముందు మోకరిల్లుతారు.

మూడవ అభ్యర్థనలో మొదటి మరియు రెండవ అంశములు ఉంటాయి: ''మీ చిత్తము పరలోకమందు నెరవేరునట్లు ఈ భూమియందును నెరవేరునుగాక.'' మన జీవితములో దేవుని చిత్తమునకు పూర్తిగా సమర్పించుకోకుండా ఈ ప్రార్థన నిజాయితీతో ఎలా చేయగలము? నిజమైన శిష్యుడు దేవుని చిత్తము పరలోకమందును మరియు భూమియందును సంపూర్ణంగా జరగవలెనని కోరుకుంటాడు.

నీ నామము మహిమ పరచబడునుగాక, నీ చిత్తము నెరవేరునుగాక, నీ రాజ్యము వచ్చునుగాక అన్నవి మనలను జీవింపజేయు ''మన అనుదిన ఆహారము'' కంటే

---

[46] కొంతమంది ప్రభు ప్రార్థన క్రైస్తవులు ప్రార్థించకూడదని అంటారు, ఎందుకంటే అందులో ''యేసు నామం'' లేదని వారి అభిప్రాయం. అలా అనుకుంటే అపొ కార్యములలో మరియు పత్రికలలో వ్రాయబడిన అనేక ప్రార్థనలు ''క్రైస్తవుల ప్రార్థనలు'' కానేకావు.

ముఖ్యమైనవిగా ఉండవలెను. ఈ నాల్గవ అభ్యర్తన ఒక ఉద్దేశ్యం నిమిత్తం నాల్గవ స్థానంలో ఉంచబడింది. ఈ ప్రార్థన సరైన క్రమములో ఉండవలసిన మన ప్రాధాన్యతలను సూచిస్తున్నది, ఇందులో దురాశను గూర్చిన సూచనలేదు. క్రైస్తవ శిష్యులు ధనమును కాక దేవునికి దాసోహము కావలెను. వారు ఈ భూలోక సంపదను సమకూర్చుకొనటయందు దృష్టివుంచకూడదు.

మనం ఉదయములేస్తూనే ప్రభు ప్రార్థనతో ఆ దినము ప్రారంభించాలి అన్నట్లుగా ఈ నాల్గవ అభ్యర్థన సూచిస్తున్నదని నేను భావిస్తున్నాను.

## మాదిరి ప్రార్థన కొనసాగింపు

క్రీస్తు శిష్యులు ఎప్పుడు పాపం చేయరా? జాగ్రత్తగా గమనిస్తే చేసియుండవచ్చని అర్థమౌతుంది. ఎందుకంటే యేసు వారికి పాపాలు మన్నింపుకై ప్రార్థించమని చెప్పియున్నాడు:

> ‘‘మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము. మమ్మును శోధనలోకి తేక దుష్టునినుండి మమ్మును తప్పించుము. ఎందుకనగా రాజ్యము, శక్తి మహిమ ఎల్లప్పుడు మీవైయున్నవి.’’ మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు (మత్తయి 6:12-15).

యేసు శిష్యులు వారి అవిధేయత దేవుని ఎంతగా బాధపెడుతుందో అర్థం చేసుకుంటారు. అందుకనే వారు పాపం చేసినప్పుడు ఎంతో సిగ్గుపడతారు. వారు ఆ పాపపు మచ్చ తుడిచివేయబడాలని అనుకుంటారు, అప్పుడు కృపకలిగిన పరలోకపు తండ్రి వారి పాపములను కనికరముతో మన్నిస్తాడు. కాని వారు ఆయన క్షమాపణ కొరకు వేడుకోవాలి. ఇది ప్రభు ప్రార్థనలో అయిదవ అంశంగా కనబడుతుంది.

వారి క్షమాపణ ఇతరులను వారు క్షమించటం అన్న షరతుమీద ఆధారపడివుంది. వారు క్షమించబడ్డారు కాబట్టి, వారు ఇతరులను క్షమిస్తేనే వారికి ఆ క్షమాపణ ఉంటుంది (వారితో సమాధానంగా లేనివారితో కూడా వారిని ప్రేమించి, వారితో సమాధానం కలిగివుండటానికి ప్రయత్నించాలి). ఇతరులను క్షమించకపోతే, దేవుడు వారిని క్షమించడు.

ఆరవది మరియు చివరిది అయిన “మమ్మల్ని శోధనలోకి తేక దుష్టుని నుండి మమ్మును తప్పించుము’’ అనెడి అభ్యర్థన శిష్యులు పరిశుద్ధులుగా ఉండటానికి వారు ఎంతగా ఆశపడుతున్నారో అన్నది తెలుపుతోంది. నిజమైన శిష్యుడు దేవుణ్ని శోధన కలిగించే పరిస్థితిలోనికి వెళ్ళనివ్వకుండా కాపాడమని వేడుకొంటాడు, అంతగా అతను పరిశుద్ధంగా ఉండాలని కోరుకుంటాడు, లేనిచో తాను ఆ శోధనలో కూరుకుపోతానేమో అన్న భయం కలిగివుంటాడు. దానికితోడు కీడు తనని పట్టుకోకుండా తనను రక్షించమని కోరుకుంటాడు. ప్రతిదినం కీడు మరియు శోధన ప్రపంచంలోనికి అడుగు పెట్టకముందు వేకువనే ఈ గొప్ప ప్రార్థన చేయుట

మంచిది. ఇలా ప్రార్థించమని దేవుడు చెప్పినందున ఆయన తప్పక మన ప్రార్థనకు జవాబిస్తాడు.

ఈ ప్రార్థనలో ఉన్న ఆరు విన్నపాలు ఎంత సబబో దేవుని ఎరిగిన వారికి అర్థమౌతుంది ఈ ప్రార్థన ఆఖరి పంక్తిలో ఆ ఉద్దేశ్యము వెలువడుతుంది, "నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము, నీ మహిమ ఎల్లప్పుడు వుండుగాక" (మత్తయి 6:13). తన రాజ్యమునేలే గొప్పరాజు దేవుడు, ఆ రాజ్యములో మనమంతా ఆయన దాసులము. ఆయన పరమ శక్తిమంతుడు, ఎవరుకూడా ఆయన చిత్తమును ఎదురించలేరు, ఆయనకు ఎల్లప్పుడు సమస్త మహిమా ప్రభావము చెందునుగాక, ఆయనయందు మనము విధేయత చూపుటకు ఆయన యోగ్యుడు.

ఈ ప్రభు ప్రార్థనలో ముఖ్యాంశమేమిటి? అని ప్రశ్నిస్తే దానికి సమాధానం - పరిశుద్ధత. క్రీస్తు శిష్యులు దేవుని నామము మహిమపరచబడవలెనని, ఆయన రాజ్యము భూలోకమందు స్థాపింపబడాలని, మరియు ఆయన చిత్తము ఎల్లప్పుడు నెరవేరాలని కోరుకుంటారు. అనుదిన ఆహారము కంటే కూడా ఇది ముఖ్యమని భావిస్తారు. ఆయన దృష్టిలో మెప్పుపొందాలన్నదే వారి కోరిక, అలాపొందలేని పక్షాన ఆయన నుండి మన్నింపు పొందాలన్నది వారి కోరిక. వారు క్షమింపబడినందున వారు ఇతరులనూ క్షమిస్తారు. వారు పరిశుద్ధులుగా ఉండాలని శోధనలు తప్పించుకోవాలని కోరుకుంటారు. ఎందుకంటే శోధన వారు పాపంలోపడేలా చేస్తుంది. శిష్యులను చేయు పరిచారకుడు వీటన్నిటిని తన శిష్యులకు బోధించవలెను.

## శిష్యుడు మరియు అతని ఇహలోక సంపద

ఏ క్రైస్తవులైతే లోకసంబంధమైన వస్తువులు సేకరించాలని కోరిక కలిగివుంటారో వారికి ఇప్పుడు చెప్పబోయే కొండ మీది ప్రసంగంలోని మరొక అంశం చాలా కలవర పెడుతుంది:

> భూమి మీద మీకొరకు ధనమును కూర్చుకొనవద్దు; ఇక్కడ చిమ్మెటయు, తుప్పును తినివేయును, దొంగలు కన్నము వేసి దొంగిలెదరు. పరలోకమందు మీ కొరకు ధనమును కూర్చుకొనుడి; అచ్చట చిమ్మెటయైనను, తుప్పైనను దానిని తినివేయదు, దొంగలు కన్నము వేసి దొంగిలరు. నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును. దేహమునకు దీపము కన్నే గనుక నీ కన్ను తేటగా ఉండినయెడల నీ దేహమంతయు వెలుగుమయమై యుండును. నీ కన్ను చెడినదైతే నీ దేహమంతయు చీకటిమయమై యుండును; నీలోనున్న వెలుగు చీకటియై యుండినయెడల ఆ చీకటి యెంతో గొప్పది. ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు, అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును, లేదా యొకని పక్షముగా నుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు (మత్తయి 6:19-24).

మనము ఈ భూమి మీద ధనము సమకూర్చుకొనకూడదని యేసు

హెచ్చరిస్తున్నాడు. "సంపదలను" ఎక్కడ వుంచాలి? సహజంగా సంపదలు పెట్టెలలో ఎవరికి కనిపించకుండా దాచటం జరుగుతుంటుంది, అవి ఎవ్వరికీ ఉపయోగపడక ఉంటాయి. యేసు వాటి గురించి చెప్పేటప్పుడు, సంపదలు దొంగలను మరియు పురుగులను ఆకర్శిస్తుందని, అవి తుప్పుపట్టి పోతాయని చెబుతున్నాడు. దీనిని మరొక విధంగా చెప్పాలంటే, వీటిని "అవసరంలేనివి" గా చెప్పవచ్చును. మన సొరుగులలో చివరిగా వాడకుండా ఉంచిన వాటినే చిమ్మటలు కొట్టివేయును, అంతేకాని మనం తరచుగా వాడు వాటి జోలికి రావు. మనం అరుదుగా ఉపయోగించు వస్తువులకే తుప్పుపట్టును. అనేకమైన అభివృద్ధి చెందిన దేశాలలో, దొంగలు ప్రజలు ఎక్కువగా వాడని వస్తువులనే దొంగిలిస్తారు: ఉదాహరణకు: నగలు, ఖరీదైన చిత్రపటాలు మరియు వస్తువులు, మరియు కుదువపెట్టిన వస్తువులు.

నిజమైన శిష్యులు 'వారికున్న సమస్తమును త్యజిస్తారు' (లూకా 14:33 చూడుము). వీరు దేవుని ధనమునకు కాపలాదారులు కాబట్టి డబ్బు ఖర్చుచేయాలన్న ప్రతి నిర్ణయము ఆధ్యాత్మిక అనుగ్రహముతో కూడియుంటుంది. మనము మన డబ్బుతో ఏమిచేస్తుంటామో దానిని బట్టి మనలను ఎవ్వరు నియంత్రిస్తున్నారో అర్థమౌతుంది. మనం డబ్బు కూడబెట్టి దానితో అవసరము లేనివన్నీ కొంటూవుంటే మనము యేసు ఆధీనములో లేమని అర్థమవుతుంది. ఎందుకనగా ఆయన ఆధీనములో నుంటే మనం ఆ డబ్బుని సద్వినియోగం చేసేవారము.

ఆ మంచి పనులు ఏమిటి? యేసు మనలను పరలోకములో సంపద సమకూర్చుకోమన్నాడు, అదెలా సాధ్యం? ఆయన లూకా సువార్తలో అంటాడు: "మీకు కలిగిన వాటిని అమ్మి ధర్మము చేయుడి, పాతగిలని సంచులను పరలోకమందు అక్షయమైన ధనమును సంపాదించుకొనుడి; అక్కడికి దొంగరాడు; చిమ్మటెకొట్టదు" (లూకా 12:33).

బీదలకు ధనసహాయము చేస్తూ సువార్త ప్రకటిస్తూ వుండటం ద్వార మనము పరలోకములో మనకొరకు ధనము సమకూర్చుకొనెదము. లోకసంపద విలువలేకుండా పోతుంది అయితే పరలోకసంబంధమైన సంపద ఎప్పటికీ విలువ కోల్పోదు కాబట్టి ఆ పరలోక సంపదను ఆర్జించే ప్రయత్నం చేయండి అని యేసు చెబుతున్నాడు. శిష్యులను చేయగోరే పరిచారకులు చేయవలసిన పని యిదే మరియు అతని శిష్యులకు కూడా ఇలాగ చేయమని చెప్పాలి.

## చెడు దృష్టి

తేటనైన కన్నులు గలవారి శరీరము కాంతిగాను చెడు దృష్టిగల వారి శరీరము చీకటిగాను ఉంటుందని చెప్పుటలో యేసు ఉద్దేశ్యము ఏమిటి? యేసుచెప్పిన ఈ మాటలు ధనమును గూర్చియు మరియు లోకసంబంధమైన వస్తువులను గురించియు ప్రస్తావించబడివుండవచ్చు, ఎందుకంటే ఆయన దాని గురించే మాట్లాడుతూ వస్తున్నాడు గనుక.

మత్తయి 6:23లో ని గ్రీకు పదం "చెడు" గా తర్జుమా చేయబడితే, అదే పదము మత్తయి 20:15లో "అసూయగా" తర్జుమా చేయబడింది. ఒక యజమాని తన సేవకునితో నేను దాన ధర్మాలు చేయుచున్నానని నీవు అసూయపడుచున్నావా? అని అడిగినప్పుడు

నిజంగా కంటిచూపు అసూయకు కారణం కాకపోవచ్చు. ఆ విధంగా "చెడుచూపు (అసూయ)"దురాశకలిగిన వ్యక్తిని సూచిస్తుంది. దీనిని బట్టి (మత్తయి 6:22-23)లో తెలుపబడినది సుళువుగా అర్థమవుతుంది.

స్వచ్ఛమైన కన్నులు ఆ వ్యక్తి యొక్క స్వచ్ఛమైన హృదయాన్ని సూచిస్తుంటాయి. అతని లోని సత్యము యొక్క వెలుగు అతని కన్నుల ద్వార ప్రకాశిస్తుంటుంది. ఆ విధంగా అతను దేవుని సేవచేస్తూ భూలోకమందు సంపదను సమకూర్చుకొనక పరలోకమందు సమకూర్చుకొంటాడు. చెడు చూపు గలవాడు, సత్యమనే కాంతి అతని లోనికి ప్రవేశింప నివ్వడు. ఎందుకంటే తను ముందుగానే సత్యమును కలిగివున్నానని అనుకుంటాడు, అందుకే అతడు చీకటితో నిండివుండి అబద్ధాలను నమ్ముతుంటాడు. భూలోకమందు తన సంపదను సమకూర్చుకుంటూ దానిమీదే తన మనసు లగ్నంచేస్తాడు. ఈ జీవితము యొక్క లక్ష్యము కోర్కెలు తీర్చుకొనుటయే అని నమ్ముతాడు. ఆ ధనమే అతని దేవుడు, అతను పరలోకం చేరడు.

ధనమే దేవుడంటే అర్థమేమిటి? అనగా దేవునికి ఇవ్వవలసిన స్థానము మనము డబ్బుకు ఇస్తున్నామని అర్థం. డబ్బే నీ జీవితాన్ని నిర్దేశిస్తున్నది. అది నీ శక్తిని, ఆలోచనను మరియు కాలమును హరిస్తున్నది. నీ సంతోషమునకు అది ముఖ్యకారణమై యున్నది. నీవు దానిని ప్రేమిస్తున్నావు.[47] పౌలు కూడా దురాశను కలిగియుండుట విగ్రహారాధన అంత పాపం అని చెప్పియున్నాడు మరియు అటువంటివారు దేవుని రాజ్యం ప్రవేశించరు అనికూడా చెప్పియున్నాడు (ఎఫెసీ 5:5; కొలస్స 3:5-6).

ధనము మరియు దైవము ఇద్దరూ మన జీవితంలో ఆధిపత్యం చేయాలను కుంటూవుంటారు. ఇద్దరు యజమానులకు సేవచేయటం కుదరదని యేసు చెప్పాడు. తిరిగి యేసు తన ప్రాథమిక సిద్ధాంతము "***పరిశుద్ధులు మాత్రమే దేవుని రాజ్యమును స్వతంత్రించుకొందురు***" అన్నదానికి అనుసారంగా ఈ విషయం చెప్పెను. ఎవరైతే అంధకారములో నిండివుంటారో, ధనమును పూజిస్తారో, ఎవరైతే వారి హృదయము భూలోక సంపదలపై కేంద్రీకరిస్తారో, వారు జీవమునకు చేర్చు ఇరుకైన మార్గములో ప్రవేశించలేరు అని స్పష్టంగా తేల్చి చెప్పియున్నాడు.

## అత్యాశగల పేదవాడు

ఖరీదైన లోకసంబంధమైన వస్తువులపై మక్కువ పెంచుకొనుట మాత్రమే తప్పుకాదు, కాని కనీస అవసరతలు తీర్చే లోకసంబంధమైన విషయాలపై మక్కువపెంచుకోవటం తప్పు. యేసు అంటున్నాడు:

అందువలన నేను మీతో చెప్పునదేమనగా - ఏమి తిందుమో యేమి

[47] వేరే సందర్భంలో యేసు దేవునిని మరియు ధనమును ఒకేసారి ప్రేమించుట సాధ్యపడదని లూకా సువార్తలో చెప్పియున్నాడు, "ధనాపేక్షగల పరిసయ్యులు ఈ మాటలన్నియు విని ఆయనను అపహసించుచుండిరి" (లూకా 16:14). ఇచ్చట యేసు మరల పరిసయ్యుల తప్పుడు చేష్టలను మరియు బోధలను బహిర్గతము చేసి చూపెను.

త్రాగుదుమో అని మీ ప్రాణమును గూర్చియైనను ఏమి ధరించుకొందుమో అని మీ దేహమును గూర్చియైనను చింతింపకుడి; ఆహారముకంటే ప్రాణమును, వస్త్రము కంటె దేహమును గొప్పవి కావా? ఆకాశపక్షులను చూడుడి; అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు, అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించు చున్నాడు, మీరు వాటికంటె బహు శ్రేష్ఠులు కారా? మీలో నెవడు చింతించుటవలన తన యెత్తు మూరెడెక్కువ చేసికొనగలడు? వస్త్రములను గూర్చి మీరు చింతింపనేల? అడవిపువ్వులు ఏలాగు నెదుగుచున్నావో ఆలోచించుడి. అవి కష్టపడవు, ఒడకవు. అయినను తన సమస్త వైభవముతో కూడిన సొలొమోను సహితము వీటిలో నొకదానివలెనైనను అలంకరింపబడలేదు. నేడుండి రేపు పొయిలో వేయబడు అడవి గడ్డిని దేవుడీలాగు అలంకరించినయెడల, అల్ప విశ్వాసులారా, మీకు మరి నిశ్చయముగా వస్త్రములు ధరింపచేయును గదా కాబట్టి ఏమి తిందుమో ఏమి త్రాగుదుమో యేమి ధరించుకొందుమో అని చింతింపకుడి, అన్యజనులు వీటన్నిటి విషయమై విచారింతురు. ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి, అప్పుడవన్నియు మీకనుగ్రహించబడును. రేపటినిగూర్చి చింతింపకుడి, రేపటి దినము దాని సంగతులను గూర్చి చింతించును, ఏనాటికీడు ఆనాటికి చాలును (మత్తయి 6:25-34).

ఈ పుస్తక పాఠకులలో చాలామంది యేసు చెప్పే జనులతో పోల్చబడరు. ఏమి తిందుమా, ఏమి త్రాగుదుమా లేదా ఏమి ధరించుకుందుమా అని నీవు ఆఖరిసారిగా ఎప్పుడు చింతించివుంటావు?

ఏదిఏమైనప్పటికీ యేసు మాటలు మనందరికీ వర్తిస్తాయి. జీవితంలో ***నిత్యావసరాల*** వస్తువులపైనే మక్కువ పెంచుకోరాదన్నప్పుడు, ఇహలోక ***భోగసంబంధమైన వస్తువులపై*** మక్కువ పెంచుకోవటం ఎంత పొరపాటు? యేసు తన శిష్యులను ప్రధానంగా రెండు విషయాలను ఆపేక్షించాలని కోరుకుంటున్నాడు. 1. ఒకటి తన రాజ్యము 2. తన నీతి. క్రైస్తవుడని చెప్పుకొనేవాడు దశమ భాగము ఇవ్వలేకపోయినా (ఇది ఒక పాత నిబంధన ఆజ్ఞ) అవసరములేని వస్తువులు కొనగలిగితే అతను క్రైస్తవ ప్రమాణము అనగా క్రీస్తు చెప్పిన రీతిగా మొదట ఆయన రాజ్యాన్ని మరియు నీతిని వెతుకుతున్నట్లా? దానికి జవాబు సుస్పష్టమే.

## తప్పులు వెతకకండి

యేసు తన అనుచరులకు తర్వాత ఇచ్చిన ఆజ్ఞలు ఏవనగా తప్పులు వెతకకండి, తీర్పు చెప్పకండి.

> మీరు తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చబడదు. మీరు తీర్చు తీర్పు చొప్పుననే మిమ్మును గూర్చియు తీర్పు తీర్చబడును, మీరు కొలుచుకొలత చొప్పుననే మీకును కొలువబడును. నీ కంటిలో నున్న దూలము నెంచక నీ సహోదరుని కంటిలోనున్న నలుసును చూచుట యేల? నీ కంటిలో దూలముండగా, నీవు నీ సహోదరుని చూచి - నీ కంటిలో నున్న నలుసును తీసి వేయనిమ్మని చెప్ప నేల? వేషధారీ, మొదట నీ కంటిలో నున్న దూలమును తీసివేసికొనుము, అప్పుడు నీ సహోదరుని కంటిలో నున్న నలుసును తీసివేయుటకు నీకు తేటగా కనబడును (మత్తయి 7:1-5).

యేసు ఈ లేఖనభాగంలో పరిసయ్యులను శాస్త్రులను సూటిగా పోల్చనప్పటికీ, ఈ ప్రకారంగాచూస్తే వారు తప్పుచేసినట్లే, వారు ఆయనలో తప్పులు వెతికిరి.

ఇతరులను తీర్పు తీర్చవద్దని చెప్పినప్పుడు యేసు ఉద్దేశ్యమేమిటి?

మొదట ఏది ఆయన ఉద్దేశ్యము కాదో చూద్దాం. మనము ఇతరుల చేష్టలనుబట్టి వారి గురించి ఒక నిర్ణయానికి రావటం మరియు వివేచించటం చేయకూడదన్నది యేసు ఉద్దేశ్యం కాదు. అది చాలా స్పష్టంగా తెలుస్తోంది. ఇది అయనతరువాత యేసు తన శిష్యులతో పందులముందు ముత్యములను ఉంచకండి మరియు పరిశుద్ధమైనవాటిని కుక్కలకు ఇవ్వకండి (7:6చూడుము) అని ఉపదేశించాడు. ఆయన కొంతమంది కుక్కలతో మరియు పందులతో పోల్చి చెబుతున్నాడు, అటువంటి వారు పరిశుద్ధమై వాటి యొక్క విలువ గ్రహించలేని వారు అని అర్థం. వీరు రక్షణ పొందని జనులే. యేసు ఇచ్చిన ఆజ్ఞను శిరసావహించాలంటే, మనకు తటస్థపడిన జనులు పందుల వంటివారా లేక కుక్కలవంటివారా అని నిర్ణయించవలసిందే.

ఇంకా చెప్పాలంటే, యేసు "గొఱ్ఱెతోలు కప్పుకున్న తోడేలు" (7:15చూడుము)వంటి అబద్ధ బోధకులను ఎటుల కనిపెట్టాలనేది యేసు తన అనుచరులకు వివరించాడు. వారి ఫలాలను విశ్లేషించుట ద్వార కనిపెట్టవచ్చని యేసు చెప్పియున్నాడు. యేసు మనకు ఇచ్చిన సూచనమేరకు మనము మనుష్యుల జీవిత శైలిని గమనించి ఒక నిర్ధారణకు రావచ్చు.

అదేవిధంగా పౌలుకూడా కొరింథీ విశ్వాసులకు ఇలా చెప్పాడు:

> ఇప్పుడైతే, సహోదరుడనబడిన వాడెవడైనను జారుడుగాని లోభిగాని విగ్రహారాధకుడుగాని తిట్టుబోతుగాని త్రాగుబోతుగాని దోచుకొనువాడుగాని అయియున్నయెడల, అట్టి వానితో సాంగత్యము చేయకూడదు భుజింపకూడదని మీకు వ్రాయుచున్నాను (1కొరింథీ 5:11).

ఈ సూచనలు పాటించాలంటే జనులయొక్క జీవిత శైలిని గమనించి, పిమ్మట మనం గమనించిన దానిని అధారం చేసుకొని ఒక నిర్ణయానికి రావాలి.

అపొస్తలుడైన యోహాను, దేవుని పిల్లలెవరో, అపవాది పిల్లలెవరో తేటగా చెప్పవచ్చని

అంటున్నాడు. ఇతరుల జీవిత శైలిని బట్టి ఎవరు రక్షింపబడ్డారు, ఎవరు రక్షింపబడలేదో చెప్పవచ్చునని అంటున్నాడు (1 యోహాను 3:10 చూడుము).

ఇది ఇలావుండగా, ఇతరుల క్రియలను బట్టి వారి గురించి ఒక నిర్ణయానికి రావటం, వారు దేవుని సంబంధికులా లేక అపవాది సంబంధికులా అని వివేచించటం అన్నది క్రీస్తు హెచ్చరించినట్లుగా ఇతరులకు తీర్పుతీర్చుట అనెడి పాపం కాదు. అయితే యేసు ఉద్దేశ్యం ఏమిటి?

ఇతరులలో చిన్న చిన్న తప్పులు వెతకటం గురించి యేసు మాట్లాడుతున్నాడు అన్నది గ్రహించండి, అనగా **సహోదరుడిలోని దోషము** (ఈ లేఖనభాగంలో యేసు **సహోదరుడు** అన్న మాట మూడుసార్లు వాడుతుండటం గమనించండి). ఇతరుల తప్పులను బట్టి వారు విశ్వాసులా కాదా అని ఎంచిచూడవద్దని కాదు, యేసు ఉద్దేశ్యం (ఈ ప్రసంగంలోనే ఆ విధంగా చేయమని ఆయన మనకు సూచించబోతున్నాడు). ఒక క్రైస్తవుడు ఇంకొక క్రైస్తవుడితో ఎలా వ్యవహరించాలో దీనిని బట్టి తెలుసుకోవాలి. ఇతరులలో చిన్న చిన్న పొరపాట్లు వెతుకుచూ మనలో పెద్దపెద్ద పొరపాట్లను గమనించక పోవటం పొరపాటవుతుంది. అది వేషధారణ అనిపించుకుంటుంది. ఒకసారి యేసు వేషధారులైన నాయ్యాధిపతులతో, "మీలో పాపము లేనివాడు మొట్టమొదట ఆమెమీద రాయి వేయవచ్చును" అని చెప్పెను (యోహాను 8:7).

అపొస్తలుడైన యాకోబు వ్రాసిన విషయాలు కొండమీది ప్రసంగాన్ని పోలియుంటాయి. ఆయన కూడా ఆవిధంగానే వ్రాశాడు, "సహోదరులారా, మీరు తీర్పు పొందకుండు నిమిత్తము ఒకనిమీదనొకడు సణగకుడి; ఇదిగో న్యాయాధిపతి వాకిట నిలిచియున్నాడు" (యాకోబు 5:9). బహుశా ఇది యేసు హెచ్చరిస్తున్న దానిని అర్థంచేసుకొనుటకు సహాయపడుతుంది-మన తోటి విశ్వాసుల్లో తప్పులు వెతకటం, వాటిని ప్రచారం చేయటం, ఒకరిపై ఒకరు ఫిర్యాదుచేసుకొనటం అన్నమాట. ఇది ఇప్పుడు చర్చిలలో బాగా ప్రబలుతున్న పాపం. తప్పుచేస్తున్నవారు తీర్పుతీర్చబడే ప్రమాదకరమైన పరిస్థితిని తమకు తాముగా తెచ్చుకుంటున్నారు. మన తోటి విశ్వాసి వైపు వేలెత్తి చూపి తన పొరపాట్లను అందరికి తెలియజేస్తున్నప్పుడు మనయొక్క ముఖ్యమైన ఆజ్ఞను మీరుతున్నాము. ఎందుకంటే మనం లేని సమయంలో మనల గురించి ఇతరులు చెడుగా మాట్లాడకూడదని ఆశిస్తాం కాబట్టి ఆ పని మనం చేయకూడదు.

మనతోటి వారిలో అలాంటి తప్పులు మనం గమనించి నప్పుడు అతనిని ప్రేమతో సమీపించి సున్నితంగా అతనితో ఆ విషయాన్ని చర్చించాలి. అయితే మనం ఆ వ్యక్తి చేసిన తప్పును చేయనప్పుడు మాత్రమే ఏ వేషధారణ లేకుండా ఆ విధంగా చేయగలము. అయితే అలాంటి చర్చ అవిశ్వాసితో చేయడం వల్ల ఉపయోగముండదని యేసు ఈ దిగువ వాక్యంలో చెప్పెను:

> పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి, మీ ముత్యములను పందుల
> యెదుట వేయకుడి, వేసినయెడల అవి యొకవేళ వాటిని కాళ్ళతో

త్రొక్కి మీమీద పడి మిమ్మును చీల్చి వేయును (మత్తయి 7:6)

అదేవిధంగా సామెత ఇలా చెబుతోంది: ‘‘అపహాసకుని గద్దింపకుము గద్దించినయెడల వాడు నిన్ను ద్వేషించును. జ్ఞానముగలవానిని గద్దింపగా వాడు నిన్ను ప్రేమించును’’(సామె9:8). ఒకసారి యేసు తన శిష్యులతో సువార్తను తిరస్కరించువారి యొద్ద కాలము వృధాచేయక కాలిమట్టిని దులుపుకొని ముందుకు సాగమని చెప్పాడు. సత్యమును గ్రహించని ‘‘కుక్కల వంటి’’ వారియొద్ద కాలము వృధా చేయక ఆ అవకాశము పొందని వారియొద్దకు వెళ్ళమని ఆయన ఉద్దేశ్యం.

## ప్రార్థన చేయుటకు ప్రోత్సహించుట

తుదకు కొండమీది ప్రసంగంలోని చివరి భాగానికి వచ్చాం. ప్రార్థించుటకు ప్రోత్సహించుట మరియు వాగ్దానాలతో ఇది ఆరంభమవుతుంది:

> అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడును పొందును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడును. మీలో ఏ మనుష్యుడైనను తన కుమారుడు తన్ను రొట్టెను అడిగిన యెడల వానికి రాతినిచ్చునా? చేపను అడిగినయెడల పామునిచ్చునా? మీరు చెడ్డవారై యుండియు మీ పిల్లలకు మంచి యీవుల నియ్యనెరిగి యుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి అంతకంటే ఎంతో నిశ్చయముగా మంచి యీవుల నిచ్చును (మత్తయి 7:7-11).

ఈ భాగం చదువువారు, ‘‘కొండమీది ప్రసంగంలోని ఈ భాగమందు పవిత్రత ఏమీ లేదని’’ అపోహపడుతుంటారు.

మన ప్రార్థనలో దేనిగురించి అడుగుచున్నామో, ఏ తలుపుతట్టు చున్నామో, దేనికోసం వెతకుచున్నామో దానిపై దాని జవాబు ఆధారపడియుంటుంది. ‘‘నీతికొరకు ఆకలిదప్పులు గలవారిగా’’ మనం ఆయన ప్రసంగంలో ఆదేశించిన వాటన్నిటిని పాటించేవారమైతే, అది మన ప్రార్థనలో స్పష్టమవుతుంది. వాస్తవంగా, ఈ ప్రసంగంలో ముందు యేసు చెప్పిన మాదిరికరమైన ప్రార్థన దేవుని చిత్తము జరగవలెనని మరియు పరిశుద్ధంగా జీవించాలన్న కోరికను తెలియజేస్తోంది.

ఇదే ప్రార్థనా వాగ్దానములను లూకా గ్రంథంలో గనుక మనం పరిశీలిస్తే, అందులో చివర్లో ఇలా వ్రాయబడివుంది, ‘‘కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగియుండగా, పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి **పరిశుద్ధాత్మను** ఎంతో నిశ్చయముగా అనుగ్రహించు ననెను’’ (లూకా 11:13). యేసు ఉద్దేశ్యములో ‘‘మంచి యీవులను’’ అనగా విలాసవంతమైన వస్తువులు అని కాదు, ఆయన ఉద్దేశ్యంలో మంచి యీవులనగా పరిశుద్ధాత్ముడు అని అర్థం, ఎందుకంటే పరిశుద్ధాత్మ మనలను పవిత్రులుగా చేసి సువార్త ప్రకటించుటలో సహాయపడుతూ ఆ సువార్త ద్వార ఇతరులను పవిత్రులుగా

చేయుటలో సహాయపడును. మరియు పవిత్రులైనవారు పరలోకము వెళ్ళెదరు.

ఇతర బహుమానములు ఏవైనా గాని అవి దేవుని చిత్తప్రకారం అనుగ్రహించబడతాయి. దేవుడు తన చిత్తము గురించి మరియు తన రాజ్యము గురించి ఎక్కువ ఆలోచిస్తుంటాడు, కనుక దేవుని రాజ్యానికి ఉపయోగపడే మన ప్రార్ధనలు ఏవైనాగాని వాటికి జవాబు వస్తుందని మనం ఆశించవచ్చు.

## విషయ సంగ్రహము

మనము ఇప్పుడు యేసు అంతవరకు చెప్పిన విషయములను సంగ్రహము చేసే వచనములోనికి వచ్చాం. చాలామంది వ్యాఖ్యాతలు దీనిని గమనించరు, కాని ఇది మనం గమనించవలసిన అతిముఖ్యమైనది. ఈ వచనం ఇంతకుముందు చెప్పబడిన విషయాలన్నిటికీ సారాంశముగా చెప్పబడింది. ఈ వచనం **కావున** అనే మాటతో ప్రారంభమవుతుంది. ఈ వచనం ముందుచెప్పబడిన ఉపదేశాలకు సంబంధించింది, ఇలా ప్రశ్నిస్తే: యేసు చెప్పిన విషయాలన్నీ ఇందులో ఎంతవరకు సారాంశముగా చెప్పబడ్డాయి? దానికి జవాబు ఇది చదివి పరిశీలిస్తే తెలుస్తుంది.

> కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో
> అలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల
> ఉపదేశమునై యున్నది (మత్తయి 7:12).

ఇది ఇంతకుముందు ప్రార్ధనకు సంబంధించిన కొన్ని వచనములకు సారాంశము కాదు, అట్లయితే దానికి అర్ధముండదు.

తన ప్రసంగ ప్రారంభంలో, (మత్తయి 5:17)లో చెప్పబడినట్లుగా తాను ***ధర్మశాస్త్రమైనను ప్రవక్తల ప్రవచనమునైను*** కొట్టివేయుటకు వచ్చితినని అన్న తప్పుడు ఆలోచన గురించి హెచ్చరించినట్లుగా చూస్తాం. ప్రారంభం నుండి ఇక్కడివరకు ఆయన పాతనిబంధనలోని దేవుని ఆజ్ఞల గురించి వాటి అర్థం గురించి చెప్పటం గమనించాలి. ఆయన ఆదేశించినది ***అంతయు*** ఇప్పుడు సంగ్రహముగా చెబుతున్నాడు, అదంతయూ ఆయన ధర్మశాస్త్రమునుండియు మరియు ప్రవక్తల ఉపదేశము నుండియు గ్రహించెను: "కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో అలాగుననే మీరును వారికి చేయుడి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునై యున్నది" (7:12). "ధర్మశాస్త్రము మరియు ప్రవక్తల ఉపదేశము" అను వాక్యము మత్తయి 5:17 మరియు 7:12 వరకు యేసు చెప్పిన అన్నిటితో సంబంధం కలిగివుంది.

యేసు తన ప్రసంగము యొక్క ముగింపులో తన ప్రధమ అంశమును మరల గుర్తుచేయటం గమనిస్తాం - పరిశుద్ధులు మాత్రమే పరలోకమును స్వతంత్రించుకొందురు:

ఇరుకు ద్వారమును ప్రవేశించుడి, నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునైయున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దాని కనుగొనువారు కొందరే (మత్తయి 7:13-14).

ఇరుకైన మార్గము, ఇది జీవమునకు పోవు మార్గము, కొందరే దానిని కనుగొనటం ఇదంతయూ శాశ్వత రక్షణకు సూచనగా వున్నది. వెడల్పు ద్వారము, నాశనమునకు నడుపు విశాల మార్గము మరియు దాని ద్వార అనేకులు ప్రవేశించటం ఇదంతయూ నరకమును సూచిస్తున్నది. యేసు ఎంతో వివేకముతో తర్కముతో చెప్పిన ఈ ప్రసంగంయొక్క భావమును గనుక మనం గమనిస్తే, యేసును వెంబడించటం మరియు ఆయన ఆజ్ఞలను శిరసావహించటం అనేది ఇరుకుమార్గమని, దానికి భిన్నంగా నడుచుకోవటం విశాలమార్గమని అర్థమవుతుంది. ప్రసంగంలో వివరించబడిన ఇరుకుమార్గమును ఎంతమంది క్రైస్తవులు అనుసరిస్తున్నారు? శిష్యులను చేయు సేవకుడు ఈ మార్గములోనే నడుస్తూ, తన శిష్యులను కూడా ఆమార్గములోనికే నడిపించవలెను.

చాలామంది క్రైస్తవులకు యేసు ఈ ప్రసంగంలో విశ్వాసం గురించి లేదా తనయందు నమ్మకము గురించి ఏమీ ప్రస్తావించక శాశ్వత రక్షణ మరియు నరకము గురించే ప్రస్తావించటం కొంచెం నివ్వెరపరుస్తుంది. కాని నమ్మకము మరియు ప్రవర్తన మధ్య విడదీయరాని బంధం గురించి అవగాహన ఉన్నవారికి ఇది విచిత్రముగా అనిపించదు. యేసు ననుసరించువారు వారి విశ్వాసమును వారి క్రియలద్వారా తెలియజేస్తారు. ఆయన దేవుని కుమారుడని నమ్మినవారు ఆయనకు విధేయత చూపరు. శాశ్వత రక్షణ అనునది దేవుడు మనకు ఇచ్చే ఉచితమైన కృపకు చిహ్నం మాత్రమే కాకుండా అది మనజీవితాల్లో తీసుకోచ్చే మార్పు అని కూడా చెప్పవచ్చును. మనము ఆయన పరిశుద్ధతను కలిగివుంటాము.

## అబద్ధ ప్రవక్తలను గుర్తించుట ఎట్లు?

యేసు తన ముగింపు మాటలలో అబద్ధపు ప్రవక్తల గురించి ప్రస్తావించటం గమనిస్తాం. వీరు వివేచింపలేని వారిని తమ బోధల ద్వారా విశాలమార్గముగుండా నాశనమునకు నడిపిస్తారు. వీరు నిజముగా దేవునికి సంబంధించినవారు కాదు, ఆ విధంగా వ్యవహరిస్తారు. అబద్ధ బోధకులు మరియు అబద్ధ నాయకులు ఈ కోవకు చెందినవారు. వారిని ఎలా గుర్తించగలం?

> అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి. వారు గొఱ్ఱెల చర్మములు వేసికొని మీ యొద్దకు వత్తురు కాని లోపల వారు క్రూరమైన తోడేళ్ళు. వారి ఫలములవలన మీరు తెలిసికొందురు. ముండ్లపొదలలో ద్రాక్షపండ్లనైనను, పల్లేరు చెట్లను అంజూరపు పండ్లనైనను కోయుదురా? అలాగుననే ప్రతి మంచి చెట్టు మంచి ఫలములు ఫలించును, పనికిమాలిన చెట్టు కానిఫలములు ఫలించును. మంచి చెట్లు కానిఫలములు ఫలింపనేరదు, పనికిమాలిన చెట్టు మంచి ఫలములు ఫలింపనేరదు. మంచి ఫలములు ఫలింపని ప్రతిచెట్టు నరకబడి అగ్నిలో వేయబడును. కాబట్టి మీరు వారి ఫలములవలన వారిని తెలిసికొందురు. ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు

ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి-ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు - నేను మిమ్మును ఎప్పుడును ఎరుగను, అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును (మత్తయి 7:15-23).

అబద్ధ ప్రవక్తలు చాలా మోసం చేస్తారని యేసు హెచ్చరించెను. బాహ్యముగా నిజాయితీపరులుగా కనబడుతారని కూడా హెచ్చరించెను. వారు యేసును తమ ప్రభువని చెప్పుదురు, ప్రవచించెదరు, దుష్టశక్తులను వెళ్ళగొట్టెదరు మరియు అద్భుతములు చేసెదరు. కాని "క్రూరమైన తోడేలు మనస్తత్వమును" ఆ "గొఱ్ఱెచర్మము" దాచివేస్తున్నది. వారు నిజమైన గొఱ్ఱెలు కాదు. వారు సత్యవంతులు కాదా అన్నవిషయం ఎలా తెలుస్తుంది? అది వారి "ఫలములను" బట్టి తెలుసుకోగలము.

ఏ ఫలములను గూర్చి యేసు చెబుతున్నాడు? అవి అద్భుతములను గూర్చిన ఫలములు కాదు. యేసు యొక్క ఉపదేశమునకు విధేయతచూపే ఫలములు. వారు దేవుని చిత్త ప్రకారం నడుచుకొనే నిజమైన గొఱ్ఱెలు. అబద్ధీకులు "అక్రమము చేయువారు" (7:23). వారు యేసు బోధించిన ప్రకారం మరియు ఆదేశాల ప్రకారం నడుచుకుంటున్నారా లేదా అన్నది పరిశీలించి తెలుసుకోవటం మన బాధ్యత.

ఈనాడు సంఘములో ఇలాంటి వారు కోకొల్లలుగా ఉన్నారు. వారిని చూచి ఆశ్చర్యపడనక్కరలేదు, ఎందుకంటే యేసు మరియు పౌలు ఇద్దరు అంత్యకాలమందు ఇలాటి పరిస్థితులు ఉండునని ముందుగానే వారించియున్నారు (మత్తయి 24:11; 2తిమోతి 4:3-4). ఈనాటి అబద్ధపు ప్రవక్తలు అపవిత్రులైనను పరలోకం పొందుతారని ప్రచారం చేస్తూంటారు. అనేకమంది నిత్యనరకం పొందుటకు వీరే బాధ్యులు. వారి గురించి జాన్ వెస్లీ ఈ విధంగా వ్రాసెను.

ఎంత ఘోరం!-దేవుని దూతలే సాతాను దూతలుగా వ్యవహరించటం!! ప్రజలకు పరలోక మార్గం గురించి బోధించమని ఆదేశిస్తే వారికి నరకానికి వెళ్ళే మార్గం బోధిస్తున్నారు...వారిని ప్రశ్నిస్తే, "ఎందుకు, ఎవరైనా అలా చేస్తారా?..." నేను సమాధానం చెప్పాను, పదివేలమంది జ్ఞానముగల మరియు గౌరవమర్యాదలుగల వ్యక్తులు వారు ఏ శాఖకు చెందినవారైనప్పటికీ, వారు గర్విష్టులను, నిర్లక్ష్యవైఖిరి గలవారిని, ఉద్రేకపూరితులను, లోకాశగలవారిని, ఈలోక ఆనందం కోసం ప్రాకులాడువారిని, , అన్యాయస్థులను, కఠినాత్ములను, అన్నిటిని తేలిగ్గా

> కొట్టిపారేసే వారిని, బాధ్యతారహితంగా ప్రవర్తించువారిని, హాని కలిగించు వారిని, వ్యర్థులను, నీతి కొరకు ప్రాకులాడని వారిని, తాము పరలోక మార్గంలో ఉన్నానని భావించే వారిని వీరందరినీ ప్రోత్సహిస్తారు. వీరు అబద్ధ ప్రవక్తలు, వీరు దేవునికి మరియు మనిషికి ఇద్దరికీ విశ్వాసఘాతకులు...వీరు జనులను చీకటిలోనికి నడుపుతునే ఉన్నారు; వారు నాశనము చేసిన దీనాత్ములను వారు వెంబడిస్తున్నప్పుడు, "వారి క్రిందే నరకము వారికొరకు సిద్ధముగా ఉండును!"[48]

మత్తయి 7:15-23లో యేసు వారించిన విషయము గురించే వెస్లీగారు ప్రస్తావించటం ఆసక్తికరమైన విషయం.

నేడు అబద్ధ బోధకులు అనేకమంది బోధించే దానికి వ్యతిరేకంగా యేసు చాలా స్పష్టంగా మంచి ఫలములు ఫలించని వారు నరకాగ్నిలోకి నెట్టివేయడతారు అని చెప్పాడు (7:19). ఈ విషయం బోధకులకు మరియు ప్రవక్తలకు మాత్రమే వర్తించదు, అందరికీ వర్తిస్తుంది. "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును (మత్తయి 7:21) అని యేసు చెబుతున్నాడు. ప్రవక్తల విషయంలో ఏది వర్తిస్తుందో అది అందరికీ వర్తిస్తుంది. యేసు యొక్క ముఖ్య ఉద్దేశ్యం-***పరిశుద్ధులు మాత్రమే పరలోక రాజ్యం స్వతంత్రించుకొందురు***...యేసును వెంబడించని వారు నరకమునకు ఎంచబడతారు.

ఒక వ్యక్తి ఆంతర్యమునకును మరియు బాహ్యమునకును మధ్య ఉన్న సంబంధాన్ని యేసు చెప్పటం గమనించండి. "మంచి" చెట్లు మంచి ఫలములను ఇస్తుంది. "చెడ్డ" చెట్లు మంచి ఫలములను ఇవ్వలేవు. ఒక మంచి ఫలము బాహ్యంగా కనిపించే విధంగానే ఒక వ్యక్తి యొక్క స్వభావము కూడా అందంగా కనిపించును. ఆయన కృపవల్ల, యేసునందు విశ్వసించు వారి స్వభావమును దేవుడు మార్చును.[49]

## చివరి హెచ్చరిక మరియు ముగింపు

యేసు చివరి హెచ్చరికతో మరియు సారాంశముతో తన చివరి ప్రసంగం ముగించాడు. మీరు ఆశిస్తున్నట్లుగానే ***పవిత్రులు మాత్రమే దేవుని రాజ్యమును స్వతంత్రించు కొందురు*** అన్న యేసు ఉద్దేశ్యానికి ఇది ఒక ఉదాహరణ.

> కాబట్టి యీ నా మాటలు విని వాటిచొప్పున చేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును.

---

[48] "ద వర్క్స్ ఆఫ్ జాన్ వెస్లీ" (బేకన్; గ్రాండ్ ర్యాపిడ్స్, 1996), జాన్ వెస్లీ చేత రచింపబడింది. వెస్లీయన్ మెథడిస్ట్ బుక్ రూమ్ విడుదల చేసిన పుస్తకం

[49] ప్రజలు ఇతరులు పాపం చేసినప్పుడు వారిని క్షమించుటకు ప్రయత్నిస్తూ "వారి హృదయములో ఏమున్నదో మాకు తెలియదు" అని సాధారణంగా చెప్పే అలవాటును గురించి నేను వ్యాఖ్యానించక తప్పటం లేదు. దీనికి వ్యతిరేకంగా యేసు లోపల ఉన్నదే బయటకు కనిపిస్తుందని చెప్పియున్నాడు. (తరువాయి భాగం పక్క పేజీ లో చూడుము)

వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ యింటిమీద కొట్టెను గాని దాని పునాది బండమీద వేయబడెను గనుక అది పడలేదు. మరియు యీ నా మాటలు విని వాటిచొప్పున చేయని ప్రతివాడు ఇసుకమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ యింటిమీద కొట్టెను, అప్పుడది కూలబడెను, దాని పాటు గొప్పదని చెప్పెను (మత్తయి 7:24-27)

యేసు తన ప్రసంగంలో ఇచ్చిన చివరి ఉదాహరణ "జీవితంలో గెలుపుకు" అది సూత్రం కాదు. కొంతమంది దానిని అలాగే ఉపయోగిస్తుంటారు. కష్ట సమయంలో ఆయన వాగ్దానాల యందు నమ్మిక యుంచటం ద్వారా, ఆర్థికంగా ఎలా ఎదగవచ్చు అన్న దానిగురించి ఆయన సలహా ఇవ్వటంలేదు అని ఈ సందర్భం మనకు తెలుపుతోంది. కొండమీదిప్రసంగంలో యేసు చెప్పిన వాటిన్నటికి ఇది సారాంశం. ఆయన చెప్పిన ప్రకారం నడుచుకునేవారు జ్ఞానవంతులు మరియు ఓర్పుగలవారు. దేవుని ఉగ్రత వచ్చినప్పుడు వారు భయపడవలసిన అవసరం వుండదు. ఆయన యందు విధేయత చూపని వారు అవివేకులు వారు దండన పొందుదురు, "నిత్యనాశనమను దండన" (2 థెస్స 1:9).

## ఒక ప్రశ్నకు సమాధానము

యేసు కొండమీది ప్రసంగం ఆయన చనిపోక ముందు మరియు పునరుత్థానం తర్వాత జీవించిన యేసు అనుచరులైన వారికి మాత్రమే వర్తిస్తుందా? తాత్కాలిక రక్షణగా భావించబడుతున్న ధర్మశాస్త్రము క్రింద వారు జీవించి ఉండలేదా? అయితే యేసు వారి పాపముల నిమిత్తం చనిపోయినప్పుడు, వారు విశ్వాసం ద్వార రక్షింపబడ్డారా, ఆ విధంగా ఈ ప్రసంగం యొక్క భావం మారిపోయిందా?

ఈ సిద్ధాంతము చాలా చెడు సిద్దాంతము. ఎవరుకూడా తమ క్రియల వలన రక్షింపబడలేరు. పాత నిబంధన కాలంలోను మరియు అంతకు పూర్వము అనగా ఎల్లప్పుడు తమ విశ్వాసము వలననే రక్షణ పొందియున్నారు. పౌలు రోమా 4వ అధ్యాయంలో ఈ విషయంగా వాదిస్తున్నాడు, అబ్రాహాము (పాతనిబంధనకు ముందు) మరియు దావీదు (పాతనిబంధన కాలములో) వారి క్రియల వలన కాక విశ్వాసము ద్వారానే నీతిమంతులుగా తీర్చబడ్డారు.

అదియుగాక, యేసు బోధను వినువారు తమ క్రియల ద్వార రక్షింపబడుతారు అన్నది అసాధ్యం, ఎందుకనగా వారందరూ పాపం చేసి దేవుడనుగ్రహించు మహిమను

---

మరో సందర్భంలో ఆయన, "హృదయములో ఉన్నదే మాటగా బయటకు వస్తుందని" అంటాడు (మత్తయి 12:34). ఒక వ్యక్తి హృదయములో ద్వేషము నిండివుండుటచేత ద్వేషపూరితమైన మాటలు పలుకును. యేసు ఈవిధంగా కూడా చెబుతున్నాడు, "లోపలినుండి అనగా మనుష్యుల హృదయములో నుండి దురాలోచనలును, జారత్వములును, దొంగతనములును, నరహత్యలును వ్యభిచారములును, లోభములును, చెడుతనములును, కృత్రిమమును, కామవికారమును, మత్సరమును, దేవదూషణయు అహంభావమును, అవివేకమును వచ్చును" (మార్కు 7:21-22). ఒక వ్యక్తి వ్యభిచరించినపుడు అతని హృదయములో ఏమున్నదో మనకు తెలుసు: వ్యభిచారము.

పొందలేకపోవు చున్నారు (రోమా 3:2). కేవలం దేవుని కృప మాత్రమే వారిని రక్షించగలదు, వారి విశ్వాసము  ద్వారానే ఆయన కృపను పొందగలరు.

ఈనాటి సంఘాలలో చాలామంది యేసు ఆజ్ఞలు మనలో అపరాధభావం కలిగించటం తప్ప వాటి వల్ల ప్రయోజనం లేదని భావిస్తారు, కనుక క్రియల వలన రక్షణపొందుట అసాధ్యం అని భావిస్తుంటారు. అయితే ఇప్పుడు మనము, విశ్వాసము ద్వార రక్షణ పొందగలము అన్న "సందేశం తెలుసుకున్నాం" కాబట్టి, ఆయన ఆజ్ఞలు చాలా వరకు విస్మరించ వచ్చునని అనుకుంటున్నారు. అయితే వేరేవారిని రక్షించాలంటే, యేసు యొక్క ఆజ్ఞలను మరల ఎత్తిచూపి, వారెంత పాపాత్ములుగా ఉన్నారో, వారికి తెలియజేసి వారిని విశ్వాసముతో నుండమని దానివలన రక్షణ పొందుతారని క్రియలతో పనిలేదని చెప్పవచ్చు, కాని అది పొరపాటు.

యేసు తన శిష్యులతో ఇలా చెప్పలేదు, "మీరు లోకమంతట వెళ్ళి జనులను నాకు శిష్యులుగా చేయండి, వారు ఒకానొకప్పుడు అపరాధ భావంతో కుమిలిపోయి ఆ తరువాత విశ్వాసం ద్వారా రక్షింపబడ్డాము అన్నది వారు గ్రహించేలా చూడండి. నా ఆజ్ఞలు వారి జీవిత ఉద్దేశ్యాన్ని నెరవేరుస్తాయని" చెప్పలేదు. ఆయన చెప్పిన దేమనగా, "మీరు సర్వలోకమునకు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి" (మత్తయి 28:19-20), శిష్యులను చేయు సేవకుడు ఆ విధంగా చేయును.

